

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 41 • పేజీలు : 8 • సోమవారం 11 నవంబరు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## నేడు ఎపి అసెంబ్లీ సమావేశాలు

◆ మహిళల ఖాతాల్లో రూ.1500 జమపై ప్రభుత్వం కీలక నిర్ణయం
◆ నాలుగు నెలల కాలానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఎపి ప్రభుత్వం
◆ సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వనున్న ఎపి బడ్జెట్ సమావేశాలు?
◆ ఈ నెలాఖరుతో ముగియనున్న ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్..
◆ ఈ బడ్జెట్‌లో సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రాధాన్యత ఇస్తారా..




**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలకు సిద్ధమైంది. రేపు ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన నాలుగు నెలల కాలానికి బడ్జెట్‌ను ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. జమిలి ఎన్నికల ప్రచారం వేళ ప్రభుత్వం సంక్షేమ పథకాల పైన ప్రత్యేకంగా ఫోకస్ మిగతా 7లో

## పదవులను బాధ్యతగా భావించాలి..

సీఎం చంద్రబాబు సూచన



**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** నామినేటెడ్ పదవులు పొందిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు మిగతా 7లో

◆ పతాక స్థాయికి చేరిన ఝార్ఖండ్ ఎన్నికల ప్రచారం
◆ నేతలు ఓటర్లను ఆకట్టుకోవటానికి చివరి ప్రయత్నాలు
◆ ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం..
◆ ఓబీసీలను విడదీసి రాజకీయం చేస్తున్న కాంగ్రెస్
◆ అధికారం కోసం కూటమి నేతలు దేనికైనా దిగజారుతారు..
◆ అవినీతి నిర్మూలనకు ఝార్ఖండ్‌లో బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం అవసరం
◆ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్‌సీ,ఎస్‌టీ,ఓబీసీల ఐక్యతకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్
◆ 370ని తిరిగి తీసుకురావాలని కోరటం ద్వారా సైనికులు మళ్లీ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలి..



## లీక్ మాఫియాలను జైలుకు పంపుతాం

అప్రమత్తంగా ఉండండి..ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరిక..

**ఝార్ఖండ్,నవంబరు 10 :** జార్ఖండ్ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. రెండు కూటముల ముఖ్య నేతలు ఓటర్లను ఆకట్టుకోవటానికి చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే మేనిఫెస్టోలతో ఆకర్షణీయ హామీలను గుప్పించారు. ముఖ్య నేతలు ప్రచార బరిలోకి దిగారు. ప్రధాని మోదీ కాంగ్రెస్ - జేఎంఎం కూటమి లక్ష్యంగా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఓబీసీలను విడదీసి రాజకీయం చేస్తుందని ఆరోపించారు. ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటామని అప్రమత్తం చేసారు.జార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ - జేఎంఎం మిగతా 7లో

## డెమోక్రట్లకు విరాళాలివ్వండి..

డొనాల్డ్ ట్రంప్..



**అమెరికా,నవంబరు 10 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డెమోక్రట్ల విరాళాలపై ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కమలా హారిస్‌కు వచ్చిన ప్రచార విరాళాలు అయిపోగా.. 20 మిలియన్ డాలర్లు అప్పు ఉన్నట్లు మిగతా 7లో

## మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు

**మాస్కో,నవంబరు 10 :** రష్యా- ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ యుద్ధం కొనసాగుతోంది. రష్యా రాజధాని మాస్కోను లక్ష్యంగా చేసుకొని ఉక్రెయిన్ 17 డ్రోన్లను ప్రయోగించినట్లుగా రష్యా అధికారులు పేర్కొన్నారు.రామెన్‌స్కోయ్, కొలోమెన్‌స్కీ జిల్లాలతో పాటు మాస్కోకు నైరుతి దిశలో ఉన్న డొమోడెడోవో నగరంలో 12 డ్రోన్లను ధ్వంసం చేశామని మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. ఈ డ్రోన్ దాడుల మిగతా 7లో



## కెనడాలో యథావిధిగా ఎస్‌బీఐ సేవలు

**ముంబయి,నవంబరు 10 :** కెనడాలో హిందూ దేవాలయాలే లక్ష్యంగా దాడులు, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ తాజాగా ఓ ప్రకటన చేసింది.ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ అక్కడ ఎస్‌బీఐ సేవలపై ఎటువంటి ప్రభావం చూపించలేదని, కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపింది."వినియోగదారులు, మిగతా 7లో




## ఐఏఎస్‌లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు



**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** తమది మంచి ప్రభుత్వమే కానీ.. మెతక ప్రభుత్వం కాదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నా రు. ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు అధికారులకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు పెడతామని హెచ్చరించారు.గుంటూరులో మిగతా 7లో

◆ మాది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదు
◆ 20 ఏళ్లు అధికారంలో ఉంటామంటూ..
◆ అధికారులను ఇష్టమొచ్చినట్లు ఉపయోగించుకున్నారు..
◆ అధికారుల మీద చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోం
◆ వైఎస్ షర్మిల అడిగితే భద్రత కల్పిస్తాం..
◆ మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
◆ ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

## ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

◆ ఏలూరు ప్రభుత్వ వైద్యకళాశాలకు ఎల్లాప్రగడ సుబ్బారావు పేరు
◆ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** వైద్య విభాగంలో కీలకమైన ఆవిష్కరణలు చేసిన ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త మిగతా 7లో

## 11 నుండి డిసెంబరు 25 వరకు భవానీ దీక్షలు

- డిసెంబరు 25న భవానీ దీక్షలు సమాప్తం..
- డిసెంబరు 21 నుంచీ 25 వరకూ ఆర్జిత సేవలు



**విజయవాడ,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** విజయవాడలో ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఉన్న లోక కళ్యాణా ర్థమై శ్రీ క్రోధినామ సంవత్సర భవానీ దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 11 నుండి డిసెంబరు 25 వరకు భవానీ దీక్షలు మిగతా 7లో

## ఇచ్చిన హామీలు ఏవి..?

◆ పాలన చేతకాక చేతులెత్తేసిన బాబు
◆ చంద్రబాబు రాష్ట్రంలో కొత్త రాజకీయ క్రీడకు తెర
◆ ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న వారిపై కేసులా..
◆ ఎంపి విజయసాయిరెడ్డి



**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న వారిపై చంద్రబాబు, లోకేష్ చేస్తున్నది మిగతా 7లో

## అమరావతి అభివృద్ధికి ముందడుగు..



◆ రూ.15 వేల కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం...
◆ అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు
◆ ప్రణాళికలు అమలు చేయాలని సీఆర్‌డీఏకు ఉత్తర్వులు జారీ
◆ ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టాలి

**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** రాజధాని అమరావతి నగరం సుస్థిరాభివృద్ధి, నగర నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు ఇచ్చే నిధుల వినియోగంపై ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చిం ది.ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు మిగతా 7లో



## కొనసాగుతున్న ఐటీ సోదాలు

◆ గ్రంథి శ్రీనివాస్ ఇంట్లో ఐదోరోజు ఐటీ సోదాలు
◆ గ్రంథి శ్రీనివాస్ ఆఫీస్, సన్నిహితుల ఇళ్లలో తనిఖీలు
◆ భీమవరంలో ఏడు చోట్ల సోదాలు చేస్తున్న ఐటీ అధికారులు
◆ వ్యాపార భాగస్వాముల ఇళ్లు, ఆఫీసుల్లో తనిఖీలు

**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** వైసీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ ఇంట్లో నిర్వహించిన ఐటీ అధికారుల మిగతా 7లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



◆ వర్షాలే..వర్షాలు..ఈ ప్రాంతాల్లో కుండపోత వానలు
◆ నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఆవర్తనం..
◆ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
◆ రానున్న 36 గంటల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం..

**అమరావతి,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** మరో అల్పపీడనం హడలెత్తిస్తోంది.. నైరుతి బంగాళాఖాతంలో ప్రస్తుతం ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో వర్షాలు మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# సైబర్ మోసాలు!

సైబర్ నేరాలకు,మోసాలకు అడ్డుఅపు లేకుండా పోతోంది.ప్రతిరోజూ కొత్త కొత్త రూపాలలో ఈ నేరాలు వెలుగుచూస్తున్నాయి.పోలీస్ డ్రెస్ వేసుకొని, పోలీస్‌స్టేషన్ ఆఫీస్ బ్యాంక్ గ్రౌండ్ లో కూర్చొని పోలీసులమని చెబుతూ అమాయకులతో ఆడుకుంటున్నారు.మీమీద చాలా కంప్లైంట్స్ ఉన్నాయని, మీ పేరుతో మొబైల్ నెంబర్ తీసుకున్నట్లు సమాచారం వుందని,ఆ నెంబర్ నుంచి నేరమయమైన కమ్యూనికేషన్ ఉందని,మీ ఆధార్ కార్డుతో బ్యాంక్ అకౌంట్ ఉందని, అందులో కోట్లాదిరూపాయల లావాదేవీలు జరిగాయని, మనీ ల్యాండరింగ్ కేసు బుక్ అయిందని, విదేశాల లావాదేవీలు కూడా జరిగాయని,మీరు వెంటనే ముంబయి పోలీస్ స్టేషన్ కు రావాలని, మిమ్మల్ని అరెస్టు చేయాలని, మీరు మాకు సహకరిస్తే, మిమ్మల్ని ఈ మోసం నుంచి కాపాడుతామని చెబుతూ,అమాయకుల నుంచి బ్యాంక్ వివరాలు, ఆధార్ కార్డు వివరాలు తీసుకోవడం మొదలైన చర్యలు ఈ నేరగాళ్ళు చేస్తున్నారు.పోలీసుల వేషాలతో,పోలీసులు కార్యాలయం నుంచి మాట్లాడుతున్నట్లుగా వాట్సాప్ లో వీడియో కాల్ లో మాట్లాడుతూ అమాయకులతో ఆడుకుంటున్నారు. పోలీస్ వేషంలో ఉండడంతో, నిజమైన పోలీసులే అనుకొని, తమ నిజాయితీని నిరూపించుకొనే దిశగా అమాయకంగా సమాచారం ఇస్తూ సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని, లాటరీ అని, ఇలా ఎన్నో రకాలుగా సైబర్ నేరాగాళ్ళు చెలరేగిపోతున్నారు.ఇటువంటి ఫేక్ కాల్స్ ఎదుర్కొంటున్నవాళ్ళలో మేధావులు, చదువుకున్నవాళ్ళు కూడా ఉండడం గమనించదగిన అంశం.జర్నలిస్టులు, డాక్టర్లు,ప్రొఫెసర్లు, ఇంజనీర్లు, సాఫ్ట్ వేర్ ఉన్నత ఉద్యోగులు కూడా ఉన్నారని తెలుస్తోంది.ప్రజల్లో అవగాహన కలిపించే దిశగా పోలీసులు,సైబర్ సాంకేతిక నిపుణులు,సంబంధిత వర్గాలు,మేధావులు,సామాజిక బాధ్యత కలిగిన పౌరులు కృషి చేస్తూనే వున్నారు.కమ్యూనికేషన్ రంగంలో విస్తృతంగా ప్రజలకు చేరువతో.దానికి తగ్గట్టుగా విజ్ఞానం, మెలుకువలు పెరగడం లేదన్నది వాస్తవం.దేశంలోనూ,ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజూ కొన్ని లక్షల మంది సైబర్ మోసాలకు బలవుతున్నారు. మోసపోతున్నవారిలో నిరక్షరాస్యులే కాదు అక్షరాస్యులు కూడా ఉంటున్నారు.ఆ మధ్య మహారాష్ట్రలో జరిగిన సంఘటన ఈ తీరుకు అద్దం పట్టింది.న్యాయస్థానంలో సూపరింటెండెంటుగా పనిచేసి రిటైరయిన ఓ మహిళ ఏకంగా కోటి రూపాయలకు పైగా పోగొట్టుకుంది.కేవలం సోషల్ మీడియాలో పరిచయాలు,తదనంతర పరిణామాలు ఈ మోసానికి ఆసరాగా నిలిచాయి.బంగారం బహుమతులుగా అందుకోండని యూకే నుంచి వచ్చిన ఫోన్ కు ఆమె చిక్కుకున్నారు.కస్టమ్స్ పన్ను చెల్లించాలని చెప్పగానే వెంటనే 1.12 కోట్లు ఆమె ట్రాన్స్ఫర్ చేశారు.ఆ తర్వాత ఆ వ్యక్తి నుంచి ఎటువంటి స్పందన లేకపోగా,ఫోన్ కు కూడా అందకుండా ఉన్న పరిస్థితి ఎదురైంది.మోసపోయానని గ్రహించిన తర్వాత ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది.బహుమతులు వచ్చాయి,పన్ను కట్టాలని ఫోన్ వచ్చినప్పుడే పోలీసులను సంప్రదించి వుంటే?ఆమె నష్టపోయేది కాదు.చేతిలో ఫోన్ ఉంది కదా! అని ముక్కుముఖం తెలియనివారితో స్నేహం చేయడమే మొదటి తప్పు.మనకు సంబంధించిన సమాచారం అందరితో పంచుకోవడం రెండో తప్పు. బహుమతులకు ఆశపడడం ఇంకో తప్పు.ఇటువంటి ఫోన్స్, మెసేజెస్ వచ్చినప్పుడు ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకెళ్ళక పోవడం అంతకు మించిన తప్పు.జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత ఎవరినన్నా ఏమీ ప్రయోజనం లేదు.ఇలా ఎన్నో మోసాలు ప్రతి రోజూ జరుగుతూనే ఉన్నాయి.బ్యాంకులు కూడా ఈమెయిల్స్,మెసేజెస్ రూపంలో ప్రతి రోజూ ఖాతాదారులను అప్రమత్తం చేస్తూనే ఉన్నాయి.ఇక లోన్ యాప్ ల దారుణాలు అన్నీ ఇన్నీ కావు.మెసేజెస్ రావడమే ఆలస్యం వెంటనే క్లిక్ చేసి కొంతమంది దొరికిపోతున్నారు.లక్ష పెట్టుబడితో కేవలం 8నెలల్లోనే 4 కోట్లు సొంతం చేసుకోండని కనిపించిన యాప్ ను చూసి వెంటనే డబ్బులు కట్టేసి ఎంతోమంది మోసపోయిన వార్త ఆ మధ్య బయటకు వచ్చింది.ఆన్ లైన్ ట్రేడింగ్ లో ఆ భారీ మోసం జరిగింది.ఈ మోసం విలువ 100కోట్ల పైనేనని ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు.పూర్తిగా దర్యాప్తు జరిగితే మోసాల చిట్టా మరింత బయటపడుతుంది.ఇలాంటి సంస్థలు దేశ వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.మోసపోయాక లక్షలాది మంది రోడ్డు మీదకు వస్తున్నారు.సాధారణంగా ఆన్ లైన్ ట్రేడింగ్ కు సెబీ గుర్తించిన సాంకేతికతను వినియోగించాలి.ప్రజలవ్వేమీ చూసుకోవడం లేదు.మొదటిది అవగాహన లేకపోవడం, రెండోది అత్యాశ.ఫోన్స్ హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలు కొట్టేసిన ఉదంతాలు కూడా మనం వింటూనే ఉన్నాం.నకిలీ యాప్స్ తో పాటు నకిలీ పేర్లతో సోషల్ మీడియా వేదికలు కూడా నిర్మించి మోసాలకు తెరతీస్తున్నారు.నకిలీ మెయిల్స్ కూడా సృష్టిస్తున్నారు.వాట్సాప్ స్టేటస్ లు చూసి కొందరు మోసపోతున్నారు.ముఖ్యంగా ప్రజల ఆధార్ కార్డు అనేక విభాగాలతో అనుసంధానమై ఉండడం వల్ల కూడా ఇటువంటి నేరాలకు అవకాశం ఇస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి.ఆధార్ కార్డును కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేయడంపై విమర్శలు పెరుగుతున్నాయి.మొత్తంగా చూస్తే సామాన్యుల రక్షణ ప్రశ్నార్థకమవుతోంది.బ్యాంకుల్లో డబ్బులు ఉంచుకోవాలా? లేదా అనే సందేహాలు కూడా ప్రజల్లో వస్తున్నాయి.ఈ సైబర్ మోసాలు ఇన్నిన్ని కాదయా!అని చెప్పవచ్చు.అన్ని వేళలా అప్రమత్తంగా ఉండడం,అత్యాశకు పోకుండా ఉండడం,అందరినీ నమ్మకుండా ఉండడం,ముందుగానే పోలీసులను,సంబంధిత అధికారులను సంప్రదించడం తప్ప వేరు మార్గాలు లేవు.కోట్లాదిగా పెరిగిపోతున్న నకిలీ సైబర్ వ్యవస్థలను పూర్తిగా నియంత్రించే శక్తి ఏ ప్రభుత్వాలకు ఉండదు.స్వయం నియంత్రణ కూడా అవసరం.

# దేశ తొలి విద్యా మంత్రి అబుల్ కలాం

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశాడు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో 1888 నవంబర్ 11 న జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చాడు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డాడు.1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వచ్చాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించాడు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశాడు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నాడు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టాడు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసాడు. ఆ సమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలా



నా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు.1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించాడు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించాడు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినాడు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. ఆయన ప్రఖ్యాత పండితుడు, కవి. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించాడు.ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్పబడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వ విద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలు స్థాపించ బడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయించింది. స్వాతంత్ర్య సమర యోధుడిగా, భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలామ్' అనేది బిరుదు.. 'ఆజాద్' అనేది ఆయన కలం పేరు. ఆయన అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర భాషలలో మంచి ప్రావీణ్యత సంపాదించాడు. స్వయంగా సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశాడు.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశాడు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించాడు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చాడు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించాడు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చాడు.ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్ముతాడు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నాడు.గాంధీజీ ఆయనను భారత ప్లాటో అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

# సమగ్ర కులగణన బీసీల అభివృద్ధికి దిక్సూచి

సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి అవకాశాల కోసం కుమ్మర కులస్థుల (కుమ్మర వృత్తిదారుల) సమగ్ర కుల గణనకు చక్కటి అవకాశం. కుమ్మర్ల భవిష్యత్తు ఆర్థిక సామాజిక ప్రగతి పథకాల రూపకల్పనకు సమగ్ర కుల గణన దిక్సూచిగా పనిచేస్తుంది.కుమ్మర పేరుతో నమోదు కావాలికుల గణన సర్వేలో తెలంగాణ రాష్ట్రంలోని కుమ్మర కులస్తులు కుమ్మర అనే ఒకే కులం పేరుతో నమోదై సామాజిక ఆర్థిక న్యాయం పొందడానికి ఐక్యంగా ముందుకు రావాలి .( తెలంగాణ రాష్ట్రంలో బి 'సి కులగణన (తేది నవంబర్6వ నుండి ప్రారంభం) 06. 11.2024 ) సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి కుల గణన సర్వే సందర్భంగా.రాసిన వ్యాసం....) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న కుల గణన సమగ్ర కుల కుటుంబ గణన ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. కుల గణనతో వివక్ష రూపుమాపడంవివక్ష రూపు మాపడానికే కుల గణన చేపడుతున్నామని లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్లో మేధావులు వివిధ సంఘాల నేతలతో జరిగిన సదస్సులో పాల్గొన్న రాహుల్ గాంధీ తన ప్రసంగంలోప్రకటించారు.. తెలంగాణలో జరిగే కుల గణన ప్రజల అభ్యున్నతికి సాధనంగా పనిచేసుంది.కుల సర్వేలో కుమ్మర్లు భాగస్వాములు కావాలిభారీ స్థాయిలో జరుగుతున్న కుల గణన సర్వే లో కుమ్మర్లు సంపూర్ణ భావములు కావాలి .మన జనాభా సంఖ్యను ఆధారంగా చేసుకుని ప్రభుత్వం మన సంక్షేమం అభివృద్ధి కొరకు బడ్జెట్ నిధులు కేటాయిస్తుంది . తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన కులాల జాబితా లో' గెజిట్లో కుమ్మర్లు ( బి.సి ) "బి "జాబితాలో సీరియల్ నెంబర్ 8లో ఉన్నారు.కుమ్మర వృత్తి కుదేలైంది78 ఏళ్ళ స్వతంత్ర్య భారత్ లో కుమ్మర్లకు సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, వైద్య 'ఉపాధి అవకాశాలు ఆశించిన మేరకు జరుగలేదు.ప్రపంచీకరణ పారిశ్రామికీకరణ వల్ల ప్లాస్టిక్ ఉత్పత్తులు మార్కెట్ ను ముంచెత్తడం వల్ల కుమ్మర్ల మట్టి పాత్రలకు డిమాండ్ తగ్గింది. కుల వృత్తికి ఆదరణ తగ్గింది. కుల వృత్తి కుదుబెట్టని దశకు చేరింది. కుమ్మర కులవృత్తి కుదేలయింది. కుమ్మర్లు ఉపాధి లేక పేదరికం 'నిరుద్యోగం' తో జీవితాలను వెల్లధీస్తున్నారు. రాజకీయ ప్రాతినిధ్యానికినోచుకోని కుమ్మర్లుప్రతిభ నాయకత్వ లక్షణాలు ఉన్నవారు కుమ్మర కులంలో ఉన్నప్పటికి రాజకీయలలో అవకాశాలు రాకా, ఎన్నికల్లో పోటీచేసే ఆర్థిక స్థోమత లేక నామినేటెడ్ పదవులు దక్కక, పార్టీ పదవుల్లో రాష్ట్ర స్థాయి ముఖ్య పదవీ బాధ్యతలు ఏఒక్క రాజకీయ పార్టీలో కుమ్మర్లకు ప్రాతినిధ్యం ఇవ్వలేదు.పార్టీల జెండాలు మోసే కార్యకర్తలుగానే కుమ్మర్లు కొనసాగడం శోచనీయం . రాజకీయ రంగంలో కుమ్మర్లు నిర్లక్ష్యానికి గురైనారు.చట్టసభల్లో కుమ్మర కులస్తులు లేక పోవడం వల్ల కుమ్మర కులస్తులు దీర్ఘకాలంగా ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారం కాకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.తమ సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రతిపక్ష పార్టీ నాయకులకు విజ్ఞప్తులు సమర్పించినప్పటికి కుమ్మరవృత్తిదారుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. రాష్ట్రంలో కుమ్మర్ల జనాభా తెలంగాణ రాష్ట్రంలో కుమ్మర్ల జనాభా 14 లక్షల వరకు ఉన్నారు.8 లక్షల ఓటర్లుగా నమోదై బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు.ప్రభుత్వ పరంగా గత ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల గణన సర్వేలో తెలంగాణ రాష్ట్రంలోకుమ్మర కులస్తుల జనాభా కేవలం 3'72' 341మంది మాత్రమే ఉన్నారని పేర్కోవడం జరిగింది .. కుమ్మర్లు మట్టిపాత్రల ఉత్పత్తి బిముడిసరుకు కొరత మట్టి పాత్రల తయారికొరకు ముడిసరుకు మట్టి వాము కాల్చడానికి పొరుక కట్టెలు లభించడం లేదు. కుమ్మర వృత్తిదారుల కుమ్మర వృత్తి మానుకొని పట్టణాలకు గల్ఫ్ దేశాలకు బతుకు తెరువు కోసం వలస వెళ్లారు. కుమ్మర వృత్తిని నమ్ముకొని గ్రామాల్లో నివసించే కుమ్మర్లు కుల ఉత్పత్తులపైననే ఆధార పడిపేదరికంలో జీవితాలను గడుపుతున్నారు.పాలకుల నిర్లక్ష్యం గత పాలకులు 'ప్రభుత్వాలు' ముఖ్యమంత్రులు కుమ్మర్ల అభివృద్ధికి ఆశించిన మేరకు కృషి చేయలేదు. కుమ్మర్ల ఆర్థిక 'సామాజిక వికాసం ఎండ మావిగానే మిగిలిపోయింది.కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుమ్మర ఫైనాన్స్ ఫెడరేషన్ గత ప్రభుత్వం రద్దుచేసింది. ఎనుముల రెవంతరెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న ప్రస్తుత ప్రభుత్వం కుమ్మర ఫైనాన్స్ ఫెడరేషన్ను పునరుద్ధ రించాలి. కుమ్మర సామాజిక.వర్గ ఆర్థిక వికాసానికి విధ్య 'వైద్య వికాసానికి కుమ్మర్లకు ప్రత్యేకంగా కుమ్మర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న కుమ్మర్ల చిరకాల డిమాండును నెరవేర్చాలి.తెలంగాణ ఉద్యమంబి కుమ్మర్ల పాత్రతెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లా, ప్రతి మండలం, ప్రతి గ్రామంలో వృత్తి పై పూర్తిగా ఆధారపడి జీవించిన కుమ్మర్లు. తెలంగాణ సాధన కొరకు జరిగిన " రైల్ రోఖో' "సకలజనుల సమ్మె' "మిలియన్ మార్చ్ " "వంటవార్పు" మొన్నగు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. జైళ్లకు వెళ్లారు. ప్రత్యేక రాష్ట్రంఏర్పడితే కుమ్మర కులస్థులు దీర్ఘకాలంగాఎదుర్కొంటున్న అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని,తమ బతుకులు బాగుపడతయని నామినేటెడ్ పదవులు దక్కుతాయని, రాజకీయ భాగస్వామ్యం వస్తుందని ఆశతో ఉన్నారు . ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడిచినా కుమ్మర కులస్తుల సమస్యలకు పరిష్కారం లభించలేదు.గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గాబాధ్యతలు నిర్వహించిన కె.సి.ఆర్ గారు కుమ్మర కులస్తులకు ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవులు ఇస్తామనిఆశచూపారు.కుమ్మర్ల ఆశలు అడియాశ లయ్యాయి. చట్టసభలలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చి గెలిచిన తరువాత అసలు పట్టించుకోకుండా కుమ్మర సంఘాలనాయకులకు అపాయింట్మెంట్ ఇవ్వకుండా నాయకులకు కలవకుండా మంత్రులను శాసన సభ,శాసన మండలి సభ్యులను కలవకుండా గడీ ల పాలన నిరంకుశ పాలన కొనసాగించారు.ప్రజాపాలన బి'సి సమస్యల పరిష్కారం పై దృష్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎనుములు రేవంత్ రెడ్డిసర్కార్ ప్రజా పాలనకు శ్రీకారం చుట్టింది.బి.సి ల సమస్యలను పరిష్కరించ టానికి బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కులగణన సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం స్వాగతించిదగిన అంశం . కుమ్మర కులం గురించి ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్యా, ఉపాధి విషయాల గురించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మంచి అవగాహన ఉండడంతో తెలంగాణ రాష్ట్రంలోని కుమ్మర కులస్తులు ఎ' రేవంత్ రెడ్డి సర్కార్ తమను ఆదుకుం టుందనే నమ్మకంతోఉన్నారు.తెలంగాణ రాష్ట్ర గెజిట్ లో / కుమ్మర/ కుమ్మరి అని పేర్లు ఉన్నాయి.(శాలివాహన అని) ఆంధ్ర ప్రాంతంలో పిలుస్తారు. కొంత మంది కుమ్మర్లు కులం పేరు చెప్పుకోవడానికి మోహమాట పడుతూ ఉన్నారు . కుమ్మర అనే పేరు కుమ్మర్ల ఆత్మ గౌరవ ప్రతీక.ఉత్తరాది రాష్ట్రాలలో కుమ్మర్లు ఎస్.సి.జాబితాలో ఉండి కేంద్ర, రాష్ట్ర మంత్రులు కావడం ప్రభుత్వాల్లో ఉన్నతోన్నత అధికారులుగా ( ఐ.ఎ.ఎస్ .,ఐ.పి.ఎస్ , గ్రూప్ సర్వీసెస్ అందిస్తున్నారు. రాజకీయాల్లో పనిచేస్తున్న వారికి నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయి. కుమ్మర్లకు బి లి "రాజ్యాధికారంలోదక్కని వాటా స్వాతంత్ర్యం సిద్ధించి 78 సం"రాలు కావస్తున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు అధికార, ప్రతిపక్ష పార్టీలు కుమ్మర కులస్థులకు రాష్ట్ర అసెంబ్లీలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు ఇవ్వలేదు. నామినేటెడ్ పోస్టుల్లోఅవకాశం ఇవ్వ లేదు..ఇప్పటి వరకు ఒక్కరూ కూడా ఎమ్మెల్యే 'ఎమ్మెల్సీ ఎం'పి గా ఎన్నుకోబడలేదని జనాభా దామాషా పద్ధతి ప్రకారం కుమ్మర్లకు రాజ్యాధికారంలో వాటా లభించలేదని కుమ్మర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు కుమ్మరులకు కనీసం ఆరు ఎమ్మెల్యే టికెట్లు, నాలుగు ఎమ్మెల్సీ సీట్లు ఇవ్వాలని కోరుతున్నారు. కుమ్మర్లను బీ'సీ "ఏ" గ్రూపులో చేర్చాలితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ, తెలంగాణ బీ'సీ కమీషన్ గానీ కుమ్మర కులస్తుల అన్ని రంగాల్లో వెనుక బాటు తనాన్ని గుర్తించి కుమ్మర్లను బి.సి.బి.జాబితా నుండి బి.సి.ఏ జాబితాలో చేర్చాలని కోరుతున్నారు.కుమ్మర్లను ఎ'స్టీ జాబితాలో చేర్చడానికి కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు అసెంబ్లీలో తీర్మానం చేయాలికుమ్మర్లను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని రాష్ట్రం లోని కుమ్మర్లు డిమాండ్ చేస్తున్నారు.ఎన్నో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న స్వప్నం కులగణన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా నెరవేరబోతుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు.కుమ్మర పేరునే నమోదు చేయించాలితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి, కుల గణన సర్వే లో అందరూ కుమ్మర కులస్తులు కుమ్మర అనే ఒక్కటే పేరుతో నమోదు చేయించుకోవాలని కుమ్మర సంఘాల నాయకులు కోరుతున్నారు. వేరు వేరు పేర్లతో నమోదు చేపిస్తే కుమ్మర్ల జనాభా ఉన్న జనాభా కంటే తక్కువ సంఖ్యలో నమోదు అవుతే ప్రభుత్వం నుండి ఆర్థిక సామాజిక విధ్య ఉపాధి అవకాశాలు ఆశించిన మేరకు రావు కుమ్మర సామాజిక వర్గం నష్టపోయే ప్రమాదం వుంది.తెలంగాణ రాష్ట్రం ఎనుముల రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరిట,ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక సమస్యలను పరిష్కరించడం, నిరుద్యోగులకుఉద్యోగ,అవకాశాలు కల్పిస్తుండడం, ఆర్థిక భారం లేని సమస్యలను పరిష్కరిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్య మంత్రి 'ఇతర మంత్రులు పదే పదే చెప్తుండడంతో కుమ్మర కులస్తులను బి.సి.బి నుండి బి.సి.ఎ లోకి మార్చుటకు ఎలాంటి ఆర్థిక భారం పడని సమస్యని సునాయాసంగా పరిష్కరించి కుమ్మర కులస్థులకు సామాజిక న్యాయం చేయాలని కోరుతున్నారు .కుల గణన 'బి' సి కులాలకు చక్కని అవకాశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి నవంబర్ 30 వరకు సమగ్ర సర్వే కుల గణన సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉపాధి విషయాలను అన్ని కులాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యం గా బీ'సీ లోని అట్టడుగు కులాలు వెనుక బడిన కులాలలో ఇంకా వెనుక బడిన కులాలకు సమగ్ర కుల గణన సర్వే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆశాభావంతో బీసీ సంఘాలు, కుల సంఘాలు భావిస్తున్నారు.చక్కటి అవకాశం వినియోగించుకొని అందరూ ఒకే పేరుతో నమోదు చేసుకోవాలని వివిధ కుల సంఘాల నాయకులు అవగాహనకల్పిస్తున్నారు.సదస్సులు, సమావేశాలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేయాలని బీ'సీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులుకోరుతున్నారు. బీ'సీ కుల గణనస్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు కులగణన గురించి హర్షించదగ్గ విషయంగా బీ'సీనాయకులు రేవంత్‌కి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

**నేదునూరి కనకయ్య**

# మాడపాటి జీవితమే ఆంధ్ర ఉద్యమ చరిత్ర

మాడపాటి హనుమంతరావు ఒక వ్యక్తి కాదు. ఒక మహాసంస్థ. ఆయన జీవిత చరిత్రమే తెలంగాణ ఆంధ్రోద్యమ చరిత్ర. అందుకే ఆంధ్ర పితామహుడని పేరుపొందిన ప్రజానాయకుడు ఆయన. నాటి నిజాం రాజ్యంలోని తెలుగు వారిలో జాగృతిని కలిగించి, సామాజిక, సాంస్కృతిక రాజకీయ వికాసానికై నిరంతర కృషిచేసిన ప్రముఖుడు, బహుభాషా పండితుడు మాడపాటి. తెలంగాణలో చైతన్యాన్ని తెచ్చిన తొలి తెలుగు నాయకునిగా ఆయన సుపరిచితుడు. ఆయన ఒక విజ్ఞాన సర్వస్వము. ఆయన బ్రిటీష్, నిజాం రాజ్యాల సరిహద్దు లలో ఉన్న ఎర్రుపాలెం వాస్తవ్యుడు కనుక నిజాం ఆంధ్రులందరిలో ముందు మేల్కొన్నాడు. తన దేశీయుల్ని మేల్కొలిపినాడు. 1904లో హనుమకొండలో శ్రీరాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయంలో సన్నని జాలుగా బయలుదేరిన ఆయన ఆంధ్రో ద్యమం గోల్కొండ పత్రికలో పరిపుష్టినందుకుని, ఆంధ్రమహా సభలలో వాహినిగా ప్రవహించింది. హనుమంతరావు 20వ శతాబ్ది తొలిదశకంలో హైదరాబాద్ రాజ్యంలోని తెలుగు ప్రాంతాల్లో (నేటి తెలంగాణ) ఆంధ్రోద్యమం వ్యాప్తి చేసేందుకు కృషిచేశారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన మాడపాటి, విజయవంతమైన లాయరుగా పేరుపొందారు. తీరిక సమయాలన్నిటా ఆంధ్రోద్యమానికి, తెలంగాణాలో గ్రంథాలయాల అభివృద్ధికి కేటాయించేవారు. ఆంధ్ర జన సంఘం, ఆంధ్ర మహాసభ వంటి ప్రజాసంఘాల స్థాపనలోనూ, వాటి నిర్వహణలోనూ కీలకపాత్ర వహించారు. 1885 జనవరి 22 (తారణ సంవత్సర మాఖ శుద్ధ షష్ఠి) న కృష్ణా జిల్లా, నందిగామ తాలూకా పొక్కునూరులో వెంకటప్పయ్య, వెంకట సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. వీరు ఆరువేల నియోగి బ్రాహ్మణులు. ఆయన తండ్రి గ్రామాధికారిగా పనిచేసేవాడు.ఐదు సంవత్సరాల వయసులోనే తండ్రి చనిపోగా, సూర్యాపేటలో ఉద్యోగం చేస్తున్న మేనమామ దగ్గర పెరిగారు. హన్మకొండలోని ఉన్నత పాఠశాలలో చేరి మద్రాసు యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్ష ఉత్తీర్ణులు అయినారు. వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి



కార్యాలయంలో నెలకు 40 రూపాయల వేతనంపై మీర్‌మున్షీ (హెడ్‌క్లర్క్) ఉద్యోగంలో చేశారు. ఎనిమిది సంవత్సరాలు ఆ ఉద్యోగంలో ఉండి హైదరాబాద్ కొచ్చి 'లా' పరీక్ష పూర్తిచేసి ప్రాక్టీసు పెట్టారు. వకాలత్ విడిచి పెట్టేనాటికి ఆయనకు నెలకు ఆరువందల ఆదాయం వచ్చేది. పంతులు సేవ రాజకీయ పార్టీల ద్వారా జరగలేదు. నిర్మాణాత్మకమైన సంస్థలద్వారా జరిగింది.ఒకానొక పరాభవాగ్ని లోంచి పుట్టింది నిజాం ఆంధ్రోద్యమం. 1921 సంవత్సరం నవంబరు 12వ తేది వివేక వర్ధనీ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్ హిందూ సంస్కార సభ జరుగగా, ఆ సభలో అనేక మంది ఇంగ్లీషు, ఉర్దూ, మరాఠీ భాషలలో మాట్లాడు తున్నారు. ఆంధ్ర ప్రతినిధులు మాడపాటి హనుమంతరావు, ఆలంపల్లి వెంకటరామారావు, ఇద్దరూ హైకోర్టు న్యాయవాదులు. మహారాష్ట్ర బాహుళ్యమైన సభలో తెలుగులో మాట్లాడినారు. సభలోని వారు విసుక్కు న్నారు. నిరసన ప్రకటించారు. అల్లరి చేసారు. తమ వీపులు సభావేదిక వైపు తిప్పి వినమన్నారు. ఈ దుశ్చర్య, అవమానం ఆంధ్రులు భరించలేక పోయారు. ఆ రాత్రికి రాత్రే టేకుమల రంగారావు ఇంట్లో సమావేశమై కర్త వ్యం ఆలోచిం చారు. ఆంధ్రుల అభిమాన సంరక్షణ కోసం, ఆంధ్రుల వ్యక్తిత్వ నిరూపణ కోసం ఒక సంఘం స్థాపించు కోవాలని నిర్ణయించు కున్నారు. ఆ సంఘం పేరు నిజాం రాష్ట్ర ఆంధ్రజన సంఘం. అధ్యక్షుడు రావు బహదూర్ సామల వెంకటరెడ్డి, కార్యదర్శి మాడపాటి హనుమంతరావు. తరువాత మహారాష్ట్ర కన్నడ పరిషత్తులు కూడా ఏర్పాడ్డాయి. నాటి వరకు ఏ ఉద్యమమైనా నగరానికే పరిమితమై ఉండేది. ఆంధ్రులుగా గ్రామ సీమలకు వెళ్లారు. ఆంధ్రులలో ఐకమత్యం, చైతన్యం, విద్య, స్త్రీల వికాసం మొదలైన వాటికి కారకుల య్యారు. తాము మేల్కొని ఇతరులను మేల్కొలిపారు. ఆంధ్ర సంఘం పెద్ద ఆశయాలతో బయల్దేరింది. గ్రామీణుల విజ్ఞానం వృద్ధి చేసి, వాళ్ళ కళ్ళు తెరిపించడానికి గ్రంథాలయాలు, రైతుల ఇక్కట్లు పోగొట్టడానికి రైతు సం ఘాలు, వ్యాపార పరిస్థితులు బాగు పరచ డానికి వర్తక సంఘాలను స్థాపిం చింది. పటేల్- పట్వారీల జులంతో, భూస్వాముల వెట్టి చాకిరితో, అధికారుల దౌర్జన్యంతో బాధపడుతున్న నిర్భాగ్యపు ప్రజల శ్రేయస్సుకోసం పనిచేసింది. ఆంధ్ర జన సంఘం నాయకులు జిల్లాలు తిరిగి కర్తవ్య ప్రబోధం చేశారు. మాడపాటి గ్రంథాలయోద్యమం లోనూ చెప్పుకోదగ్గ కృషి సాగించారు. 1970 నవంబరు 11వ తేదీన తమ 86వ ఏటా మరణించారు.

# కిడ్నాప్ అయిన పసివాడిని తల్లి చెంతకు చేర్చిన పోలీసులు

### గంటల వ్యవధిలో కిడ్నాప్ కేసును ఛేదించిన విజయనగరం వన్ టౌన్ పోలీసులు

### కిడ్నాప్ కేసు ఛేదించుటలో క్రియాశీలక పోలీసులను అభినందించిన ఎస్పీ వకుల్ జిందల్

వేపాడ, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక): విజయనగరం పట్టణంలో కిడ్నాప్ అయిన 8మాసాల పసిబిడ్డ ఆచూకీ కనిపెట్టి,గంటల వ్యవధిలోనే కేసు మిస్టరీని ఛేధించి,బిడ్డను తల్లిచెంతకు విజయనగరం వన్ టౌన్ పోలీసులు చేర్చారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే ఒడిస్సా రాష్ట్రం రాయఘడకు చెందిన అశాసాహు తన భర్త పసి బిడ్డతో కలిసి కూలి పనుల నిమిత్తం విజయనగరం పట్టణం వచ్చి,ఎత్తు బ్రిడ్జి సమీపంలో ఉంటున్నట్లు ఈ నెల 8న మద్యాహ్నం 2 నుండి 3 గంటల సమయంలో నిద్రపోయిన సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి,తన ప్రక్కనున్న అభిన సాహు (8 మాసాలు)ను కిడ్నాప్ చేసి తీసుకొని పోయినట్లుగా విశ్వకాంచన అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో విజయనగరం వన్ టౌన్ పోలీసు స్టేషనుకు ఈ నెల 9న 2గంటల సమయంలో వచ్చి, ఫిర్యాదు చేసారన్నారు. ఈ ఫిర్యాదుపై విజయనగరం వన్ టౌన్ పోలీసు స్టేషను ఎస్ఐ ఎ.నరేష్ కేసు నమోదు చేసి,దర్యాప్తు చేపట్టారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసును తీవ్రమైన చర్యగా భావించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బాలుడి కిడ్నాప్ కేసును ఛేధించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గాలింపు చర్యలు చేపట్టారు. ఈ కేసులో సాంకేతికతను వినియోగించి, బాలుడ్ని ఒక మహిళ కిడ్నాప్ చేసినట్లుగా ప్రాథమికంగా గుర్తించారు. నిందితురాలి ఆచూకీ కనిపెట్టేందుకు విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, వన్ టౌన్ ఇన్చార్జ్ సి.ఐ ఎల్.అప్పల నాయుడు ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఆర్టీసి కాంప్లెక్సు,రైల్వే స్టేషన్,తదితర విజయనగరం పట్టణంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలను, పట్టణ శివార్లలోని ప్రాంతాల్లో ముమ్మర గాలింపులు, తనిఖీలు చేపట్టారు. చివరకు మూడు గంటల వ్యవధిలోనే బాలుడ్ని కిడ్నాప్ చేసిన నిందితురాలు దాసన్నపేట,నాగాశపు వీధికి చెందిన కోరాడ సుశీల (24 సం.లు)గా గుర్తించి,అరెస్టు చేసి,ఆమె వద్ద నుండి కిడ్నాప్ అయిన అభినసాహు (8మాసాలు)ను స్వాధీనం చేసుకొన్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నెల 10న ఫిర్యాది/తల్లి అయిన ఆశా



సాహుకు బాలుడ్ని విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు అప్పగించడంతో కిడ్నాప్ కేసు సుఖాంతం అయ్యిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. నిందితురాలు కోరాడ సుశీలను రిమాండుకు తరలించామన్నారు. ఈ కిడ్నాప్ కేసును గంటల వ్యవధిలోనే ఛేధించేటట్లు పర్యవేక్షించిన విజయనగరం డిఎస్పీ ఎం. శ్రీనివాసరావు,వన్ టౌన్ ఇన్చార్జ్ సి.ఐ ఎల్.అప్పలనాయుడు,ఎస్.ఐ ఎ.నరేష్, కానిస్టేబుళ్ళు జిన్నం శ్రీను,వెంకట రమణ, ధనలక్ష్మిలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# ఏరులై పారుతున్న నాటు సారా

### కొండ ప్రాంతాల్లో విచ్చల విడిగా నాటు సార తయారి

### అధికారులు అండదండలతో రెచ్చిపోతున్న నాటు సారా తయారీదారులు

### ముడుపులతో సంబంధిత శాఖ అధికారుల నోరు కట్టేస్తున్న నాటు సారా మాఫియా

### రోజు వేల లీటర్లలో నాటుసారా ఇతర ప్రాంతాలకు తరలింపు

### నిలదీస్తే ఎంతటి వరకైనా తెగిస్తున్న నాటు సారా మాఫియా

### నాటు సారానీ అరికట్టి మా తాళిబొట్లును కాపాడండి- మహిళలు



**కొయ్యలగూడెం నవంబర్ 10(ఆంధ్ర పత్రిక):** రాష్ట్రంలో నాటు సారాలు తాగి ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోకూడదని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి తక్కువ ధరకే సామాన్యులకు మద్యాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి పోటీగా నిలుస్తున్న నాటు సారా తయారీదారులు. కొయ్యలగూడెం మండలం గంగవరం కొండ ప్రాంతాలను నాటు సారా తయారీ కేంద్రాలుగా వినియోగించుకుంటున్న నాటు సారా తయారీదారులు. విచ్చలవిడిగా నాటు సారా నీ తయారు చేస్తూ రోజుకి లక్షల్లో సొమ్ములు చేసుకుంటున్నారు. ద్వారకా తిరుమల మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నాటు సారా తయారీదారులకు కారులో తీసుకొచ్చి నాటు సారా తయారు చేసేందుకు కావలసిన ముడి సరుకులను రోజు అందజేస్తు రోజువారి దినచర్యగా రాత్రి పగలు తేడా లేకుండా నాటు సారా తయారుచేస్తూ ఏరులై పారిస్తున్నారు. కొండ ప్రాంతాలను నాటు సారా తయారు చేసేందుకు అనువుగా చేసుకుని ఒకవైపు నీరు మరోవైపు వంట చెరుకు ఎలాంటి లోటు లేకుండా వీరికి ఎంతో ఉపయోగపడుతున్న కొండ ప్రాంతం. తయారుచేసిన నాటు సారాను వివిధ ప్రాంతాలకు వేల లీటర్లు రవాణా చేస్తున్నారు. తయారుచేసిన నాటు సారాను గ్రామాల్లో బెల్ట్ షాపుల విధానాల్లో అమ్మకాలు జరిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని గ్రామంలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురు తిరిగి మాట్లాడితే వారిపై దాడి చేసేందుకు కూడా వెనుకాడడం లేదని మమ్మల్ని ఆపే



వాళ్ళు ఎవరని ఎక్కడికక్కడే ముడుపులు చెల్లిస్తున్నామని ధైర్యంగా రోడ్డుపై వీరంగాలు సృష్టిస్తున్నరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాటు సారా సేవించి ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతు మంచాన పడుతున్నారని మా భర్తలు ప్రాణాలు కోల్పోతే ఎవరు బాధ్యత వహిస్తారని మహిళలు ఆవేదన చెందుతున్నారు. నాటు సారాపై గ్రామం నుంచి ఎవరైనా సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తే సమాచారం ఇస్తున్న సమాచారదారుల గుట్టు మాఫియా చేతుల్లో పెడుతున్న కొంతమంది అధికారుల అంటూ గ్రామస్తులు ఆవేదన చెందు





తున్నారు. అరికట్టవలసిన అధికారులే నాటు సారా తాయరుదారులకు అండగా నిలబడడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని సమాచారం అందుకుని వచ్చామన్న పేరుకు వచ్చి మాఫియా దారులు ఇస్తున్న ముడుపులను అందుకుని గుట్టుచప్పుడు కాకుండా వెనుతిరిగి వెళ్ళిపోతున్నరాని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గంగవరం గ్రామంలో రెచ్చిపోతున్న నాటుసారా మాఫియా దారులపై చర్యలు తీసుకుని నాటుసార తయారీ కేంద్రాలకు అడ్డుకట్ట వేసి గ్రామస్తుల ప్రాణాలను కాపాడాలని మహిళలు గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుచున్నారు.

### ముగిసిన 68వ అంతర్ జిల్లా

# బాలుర బాల్ బాడ్మింటన్ పోటీలు

❖ విజేతగా చిత్తూరు జిల్లా క్రీడాకారులుం ❖ రన్నర్ అప్ గా కృష్ణా జిల్లా క్రీడాకారులు

❖ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి ❖ డీఈఓ వాసుదేవరావు



**రాజమహేంద్రవరం నవంబర్ 10(ఆంధ్ర పత్రిక):** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఆరోగ్యానికి దోహదపడతా యని, క్రీడలలో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించడం ద్వారా దేశ ,ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు గౌరవం వస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే.వాసుదేవరావు అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 68వ అంతర్ జిల్లాల బాలుర బాల్ బాడ్మింటన్ పోటీలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఎస్క వి టి డిగ్రీ కళాశాల ఆవరణంలో శనివారం ఆదివారం రెండు రోజులు నిర్వహించిన పోటీల ముగింపు కార్యక్రమానికి ఆదివారం డీఈవో వాసుదేవరావు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీ అందచేశారు. సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల నుంచి 150మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాల్ బాడ్మింటన్ విజేతగా చిత్తూరు జిల్లా క్రీడాకారులు ,రన్నర్స్ గా కృష్ణ జిల్లా క్రీడాకారులు 3వ స్థానం లో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు ,4వ స్థానం లో విజయనగరం జిల్లా క్రీడాకారులు నిలిచారన్నారు. క్రీడలు వలన శారీరక వ్యాయమం తో పాటు క్రీడాకారులకు సమాజంలో గొప్ప గుర్తింపు లభిస్తుందని , క్రీడలలో చక్కటి నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా దేశ ,ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు గౌరవం పొందవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. తద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చని తెలిపారు. సిసిసి ఛానెల్ అధినేత పంతం కొండలరావు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ దివంగత బాల్ బాడ్మింటన్ క్రీడాకారుడు ఎమ్ వి వి బి నాగేశ్వరరావు తన జీవితాన్ని క్రీడలు కోసం వెచ్చించి ఎంతోమంది క్రీడాకారులు ను తయారు చేశారని, వారి శిష్యులు నేడు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు గా పనిచేస్తున్నారని తెలియజేశారు. రిఫరీలుగా వీరన్న, పాలేటి శ్రీనివాస్, లక్ష్మీ, స్కోరర్ లు గా శ్యామల, పరిమళ కుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఈ వి బి ఎన్ నారాయణ, అర్బన్ రేంజ్ డి ఐ. బి దిలీప్ కుమార్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి స్వామి ,టోర్నమెంట్ అర్గనైజింగ్ కార్యదర్శి ఎ వి డి ప్రసాదరావు, ఎస్ కె వి టి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమణమూర్తి, ప్రధానోపాధ్యాయులు సంఘం అధ్యక్షుడు కోలా సత్యనారాయణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు,.రాష్ట్ర బాల్ బాడ్మింటన్ సెలక్షన్ పరిశీలకులు తంబి, రాష్ట్ర బాల్ బాడ్మింటన్ చీఫ్ రిఫరీ బాల సుబ్రహ్మణ్యం, దివంగత ఎమ్ వి వి బి నాగేశ్వరరావు సతీమణి ఉమాదేవి పాల్గొన్నారు.

### ఇసుక తవ్వకాల చెల్లింపులు

# నేరుగా బోట్స్ మ్యాన్ సొసైటిలకి జమ

**ఎంప్యానల్, రిజిస్టర్డు బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకి శిక్షణా కార్యక్రమం : జెసి చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం నవంబర్ 10 (ఆంధ్ర పత్రిక):** ఇసుక సరఫరా విధానం లో ఎంపనల్డ్ అయి గుర్తింపు పొందిన, రిజిస్టర్ బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులు ఎంతో బాధ్యతతో కూడి వ్యవహరించాల్సి ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక రాజమండ్రీ ఆర్డీవో కార్యాలయం లో సుమారు ఇసుక లావాదేవీలు పై ప్రభుత్వ మార్గదర్శకాలు, చెయ్యవలసిన, చెయ్యకూడని కార్యకలాపాలు తదితర అంశాలపై 90 మంది బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకి నిర్వ హించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ, నిర్మాణ పనులకు ఎటువంటి అంతరాయం కలగకుండా వినియోగదారులకు ఇసుకను విరివిగా అందించడంలో బోట్స్ మెన్స్ సొసైటి లు మరింత గా ఇసుక తవ్వకాలను చేపట్టాల్సి ఉందన్నారు. బోట్స్ మెన్స్ సొసైటి లకు చెల్లింపుల సమస్య ఇకపై ఉండదని నేరుగా సొసైటీల బ్యాంకు ఖాతాలకు ఇకపై త్రవ్వకాల చెల్లింపు నేరుగా జరపడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఆయా సొసైటీలు క్యూ ఆర్ కోడ్ తో కూడిన బ్యాంకు ఖాతాల నెంబర్ల స్కానర్ ను రిచ్ పాయింట్స్ వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుక నానిబద్దవంచేందుకు మరి ఎంతమంది తో కలసి ఇసుక త్రవ్వకాలను చేపట్టాలన్నారు. కనీసం ప్రతి రీచ్ లో 1000 నుంచి 2000 మెట్రిక్ టన్నులు ఇసుక త్రవ్వకాలు జరపాల్సి ఉంటుందన్నారు. ఇసుక సరఫరా,, లావాదేవీలు విషయంలో సాంకేతిపర మైన అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు ఈరోజు సమావేశం నిర్వహించామన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, నేరుగా సొసైటీల ఖాతాలకి డబ్బు చెల్లింపు జరుపుతున్న దృష్ట్యా మరింత సమర్ధవంతంగా పనిచేయ్యాలని పేర్కొన్నారు. రీచ్ లా వద్ద క్యూలైన్లో పాటింపు, రికార్డులు నిర్వహణా, లోడింగ్, పర్యవేక్షణా వంటి వాటి విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ సూచనలను ఇవ్వడం జరిగింది. ట్రాక్టర్ ద్వారా ఇసుక ఓపెన్ రిచ్ పాయింట్స్ వద్ద ఉచిత ఇసుక అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. పరిపాలన, త్రవ్వకాలు, వాటిపై జి ఎస్ టి మాత్రం చెల్లించాల్సి ఉంటుందన్నారు. రిచ్ వారీగా బోస్ మెయిన్స్ సొసైటీకి చెల్లించాల్సిన రేట్ చార్టు లను ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. డేటా ఎంట్రీ తదితర అంశాలపై అనుమానాలను నివృత్తి చెయ్యడం జరిగింది. రెండు షిఫ్ట్ లలో సిబ్బందిని నియమించి త్రవ్వకాలు చెయ్యడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జెసి తెలిపారు. ట్రాక్టర్ ద్వారా ఇసుక త్రవ్వకాలు కోసం ఓపెన్ రిచ్ లకు వొచ్చే వారికి ఎటువంటి ఆటంకం కలిగించరాదని విజ్ఞప్తి చేశారు. అనధికార లోడింగ్ చేసినా, అనుమతులు లేని, సరైనా గుర్తింపు పత్రాలు లేని వాహనాలను రిచ్ పాయింట్స్ ఓపెన్, డి సిల్టేషన్ వద్ద అనుమతించరాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, రాజమండ్రి ఆర్డీవో ఆర్ . కృష్ణ నాయక్ కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, మెన్స్ అధికారి విగ్నేష్ బోట్స్ మ్యాన్ సొసైటీల సభ్యులు హాజరయ్యారు.

## రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**కొయ్యలగూడెం నవంబర్ 10(ఆంధ్ర పత్రిక)** : మండలంలోని కన్నాపురం అటవీ శాఖ రేంజ్ కార్యాలయం నందు రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రభాకర్ మాట్లాడుతూ అడవిని కాపాడే క్రమంలో ఎంతోమంది అటవీ శాఖ సిబ్బంది అమరులుగా నిలిచారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఈరోజు రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ దినేష్ మాట్లాడుతూ రాత్రి పగలు సంబంధం లేకుండా అటవీనీ సంరక్షిస్తున్న క్రమంలో ఎంతోమంది అటవీ శాఖ సిబ్బంది అశువులు బాసినరాని ఈ రోజున వారిని గుర్తు చేసుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కన్నాపురం అటవీ శాఖ రేంజ్ కార్యాలయం నందు వారి చిత్రపటాలకు పూలమాలలు అర్పించి కొంతసేపు మౌనం పాటించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ కరీమ్,పోసరావు మరియు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.ఎల్.ఏ. దే షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తేవాల్సిన భాధ్యత..!

### రేపు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఈ తీర్మానాన్ని పెట్టించాలి

### ఆదివాసి మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జోగారావు



**కూనవరం నవంబర్ 10(ఆంధ్ర పత్రిక) :** కూనవరం మండలం, కోతుల గుట్ట గ్రామం లో కౌళూరి మోజేశ్ అధ్వర్యంలో ఆదివాసి నిరుద్యోగుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి.జోగారావు పాల్గొని మాట్లడుతూ ఏజెన్సీ వ్యాప్తంగా నిరుగ్యోగులు మా ఉద్యోగాలు మాకే కావాలని ముక్త కంఠం తో గొంతెత్తి అరుస్తూ జి.ఓ.నంబర్:3 స్థానంలో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తేవాలని చెప్తూ ఉన్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడం విచారకరమని అన్నారు మనం ఇలాగే చూస్తూ కూర్చుంటే ఉన్న హక్కులు కూడా పోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు, రాజకీయ నాయకులు,ఉద్యోగులు కూడా ముందుకు వచ్చి ఈ ఉద్యమానికి మద్దతుగా నిలవాలని పిలుపు ఇచ్చారు, రేపటి నుండి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నికైన ఎంఎల్ఏ లు అందరు అసెంబ్లీ లో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తేవాలని మాట్లాడాలని అన్నారు లేదంటే ఏజెన్సీ లో ఎంఎల్ఏ లు తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరించారు, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తేవలసిన బాధ్యతా ఎంఎల్ఏ లదే అని అన్నారు , లేదంటే ఏజెన్సీ నిరుద్యోగుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందనీ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అద్యక్షులు సోడి ముత్తయ్య,ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల అధ్యక్షులు తాటి రామకృష్ణ,పి అశోక్,పి వసంత్,కె ముత్యాల రెడ్డి, ఎస్. నాగరాజు, ఎస్.జీవన్, కె.హరీష్,తదితరులు పాల్గొన్నారు

## జోరుగా టిడిపి సభ్యత్వాల నమోదు

### సభ్యత్వం పొందేందుకు యువత ఉత్సాహం చూపుతున్నారు.

### టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణ రావు.



**మధురవాడ నవంబర్ 10(ఆంధ్ర పత్రిక) :** నాయకులు, కార్యకర్తలు టిడిపి సభ్యత్వాలను అధిక సంఖ్యలో నమోదు చేయించాలని, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సూచన మేరకు మధురవాడ ప్రాంతంలో అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృషి చేస్తున్నామని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు. ఆదివారం 5వ వార్డు పరిధి నగరంపాలెం, స్వతంత్రనగర్, రాజీవ్ గృహకల్ప, శారదానగర్, స్వయంకృషినగర్ ప్రాంతాలలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రారశి అప్పలరాజు, నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను,వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ,సీనియర్ నాయకులు ఈగల అప్పలనాయుడు, గండి రామనాయుడు, గంటరమేష్, మోహన్,రాంబాబు, కొత్తల శ్రీనివాసరావు, జోగేశ్వరపాత్రో,ఓలేటి శ్రావణ్, మోకార రవికుమార్,కంబపు కామరాజు,నల్లన ఆనందరావు, మహిళా నాయకురాలు నాగోతి అనిత, దుర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే సాంబశివుని శూలాల మహోత్సవం



**మునగపాక, నవంబర్ 10(ఆంధ్ర పత్రిక) :** మండలంలోని మునగపాక గ్రామంలో గల సాంబశివుని శూలాల మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించబడుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్తరాంధ్రలోనే పేరందుకున్న ఈ శూలాల మహోత్సవాన్ని తిలకించేందుకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శూలాలు ధరించిన భక్తులుచే చేసే నృత్య ప్రదర్శన చూసి భక్తులు పులకించిపోతారు. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే నేల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి ఉత్సవ సమయాన్ని పొడిగించాలని పోలీసు అధికారులను టిడిపి రాష్ట్ర నాయకులు కర్రి సాయికృష్ణ, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ పోలీస్ అధికారులను ప్రత్యేక అనుమతి కోరారు.

## బండి ముత్యాలమ్మ అమ్మవారి హారతిని తిలకించిన భక్తులు



**మొగల్తూరు నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఆదివారం ఉభయ గోదావరి జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు మధ్యాహ్న 12 గంటలకి అమ్మవారికి అందజేసిన హారతి కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## 12వ తేదీ నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి ఉత్సవాలు



**బ్రహ్మంగారిమఠం నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):-** బ్రహ్మంగారిమఠంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 416వ జయంతి ఉత్సవాలు ఈనెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. 13వ తేదీ స్వామి వారు అవతరించిన పవిత్ర సుదినం కార్తీక శుద్ధ ద్వాదశి రోజున ఉదయం 416 కలశాలతో ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ బ్రహ్మంస్వామి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా శ్రీ సత్య సాయి జయంతి వేడుకలు



**విశాఖపట్నం, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):**శ్రీ సత్యసాయి విద్యా విహార్ సెక్టార్-8, ఎంవీపీ కాలనీలో ఉన్న అందరినీ ప్రేమించండి-అందరినీ సేవించండి అన్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య సందేశంతో శ్రీ సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి సందర్భంగా, ప్రభుత్వ మానసిక సంరక్షణ ఆసుపత్రిలో సేవలందించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య బోధనల నుండి ప్రేరణ పొంది మానవతా దృక్పథంతో, విశాఖపట్నంలోని శ్రీ సత్యసాయి విద్యా విహార్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు స్థానిక ప్రభుత్వ మానసిక సంరక్షణ ఆసుపత్రిలో నిరుపేదలకు సేవా కార్యక్రమంలో భాగంగా తమ వంతు సహాయాన్ని అందించారు.

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదిన వేడుకల శుభసందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, సేవాదళ్ మార్గని ర్దేశం చేయగా, బాలికలు, బాలురు ఈ ఉదాత్తమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రిలోని 300 మందికి పైగా వండిన ఆహారం స్వయంగా వడ్డించడమే కాకుండా, నివాసితులకు వివిధ రకాల తాజా కిరాణా సామాగ్రి, బియ్యం, నూనె, పచ్చి బఠానీలు, వెల్లుల్లి వంటి నిత్యావసర వస్తువులు, ఎలాచి, లవంగ్, దాల్చినీ,ఎర్ర మిరప పొడి, సుగంధ ద్రవ్యాలతో సహా అందించారు. అదనంగా, విద్యార్థులు బంగాళా దుంపలు, ఉల్లిపాయలు, టమోటాలు, పచ్చి మిరపకాయలు, అల్లం, క్యారెట్, ఫ్రెంచ్ బీన్స్, కొత్తిమీర, పుదీనా, కరివేపాకు వంటి తాజా ఉత్పత్తులను అందించారు. విద్యార్థులు ప్రేమ, కరుణతో 300 నారింజ పండ్లను కూడా పంపిణీ చేశారు. ఈ దయగల చర్య భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలలో సూచించిన "అందరినీ ప్రేమించు, అందరినీ సేవించు" అనే దివ్య సందేశాన్ని ప్రతిబింబిస్తుంది. "ప్రార్థించే పెదవుల కన్నా సేవించే చేతులు మిన్న "అని శ్రీ సత్య భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 99వ జయంతి నవంబర్ 23వ తేదీ వరకు నగరంలోని వివిధ ప్రాంతాలలో గుర్తించబడిన నిరుపేదలకు వివిధ రకాలు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయనున్నారు.

# 6కోట్లతో గ్రోయిన్లు, పంట నీటి కాలువల మరమ్మత్తులు

### శాసనసభ్యులు కొలతాల రామకృష్ణ



**అనకాపల్లి,నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి పట్టణం, రింగ్ రోడ్డులోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో త్వరలో జరగబోయే సాగునీటీ సంఘాల ఎన్నికలపై అనకాపల్లి, కశింకోట మండలాల కూటమి శ్రేణులతో ఆదివారము సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా సాగునీటీ సంఘాల ఎన్నికల నిర్వహిస్తాం అని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. గత 5ఏళ్లలో వైకాపా ప్రభుత్వం పంట కాలువలలో కనీసం పూడిక కూడా తియ్యలేదని అన్నారు. త్వరలోనే 6కోట్ల రూపాయిలతో అనకాపల్లి నియోజకవర్గంలో గ్రోయిన్లు, పంట నీటి కాలువల మరమ్మ త్తులు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్టర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ డైరీ నూతన పాల సేకరణ కేంద్రం ప్రారంభం



**మునగపాక, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):**మునగపాక మండలం ఓంపోలు గ్రామంలో హెరిటేజ్ డైరీ నూతన పాల సేకరణ కేంద్రం హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు ఆదివారం ప్రారంభించడం జరిగింది. రైతులు అందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీలో పాలు పోసిన పాడి రైతులందరూకీ హెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును అని తెలిపారు. అంతేకాకుండా సంవత్సరానికి రెండుసార్లు బోనస్ పంపిణీ చేస్తామని తెలిపారు. హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. హెరిటేజ్ డైరీకి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా హెరిటేజ్ డైరీకి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు(200000 )లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొని రైతులందరితో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి.గోవిందు, యు.జనార్ధన్, ఎన్.సూర్యనారాయణ, ఆర్.సూరిబాబు, యు.గంగ అప్పారావు, ఎమ్.రమణ, ఆర్.కేశవరావు మొదలైన రైతులు పాల్గొన్నారు.



### విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా

# పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**అచ్యుతాపురం, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):**అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో అచ్యుతాపురం నుండి భోగాపురం వెళ్లే రోడ్లో కైట్స్ విద్యాసంస్థలు గ్రౌండ్లో అన్యువల్ డే ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో మార్కులు ప్రథమ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 10000 రూపాయలు చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలి అని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో మంచి మార్కులు ఉద్యోగాలు, పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని కోరారు. అచ్యుతాపురం కైట్స్ కాలేజీలో అధ్యాపక బృందం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం జనపరెడ్డి శ్రీనివాసరావు, డ్రీమ్స్ నాయుడు, ద్వారపురెడ్డి బాబ్జి, జనసేన టిడిపి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా టిడిపి సభ్యత్వాల నమోదు



**మధురవాడ,నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** నాయకులు,కార్యకర్తలు టిడిపి సభ్యత్వాలను అధిక సంఖ్యలో నమోదు చేయించాలని, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సూచన మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్యక్రమం ఆరో వార్డు పియమ్ పాలెం రెండువ బస్టాప్ వద్ద విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యంలో ప్రాంతంలో అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృషి చేస్తున్నామనిఅన్నారు. సభ్యత్వం చేసుకోవడానికి టీడీపీ కరుడుగట్టిన అభిమానులు భారీగా తరలివచ్చారు ఈ కార్యక్రమంలో నియోజవర్గం ఐటీడీపీ అధ్యక్షులు మరుపిల్లి రాజేంద్ర, ఆరోవార్డు బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, కుప్పక రామకృష్ణ కొల్లి బాబ్జి పోతిన రాజు, పోతిన నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు దీపానికి శాశ్వత

# వెలుగు ప్రదాత సీపీ 'బ్రౌన్'

**- ఆచార్య కె.కృష్ణారెడ్డి..**



**కడప, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** తెలుగు భాషా సాహిత్యాలు తాళపత్రాల్లో అగ్గిపురుగులకు ఆహుతవుతూ మిణుకు మిణుకు మంటున్న దశలో తెలుగు దీపానికి శాశ్వత వెలుగు నిచ్చిన మహనీయుడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 226వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కె.కృష్ణారెడ్డి ముందుగా రాజీవ్ మార్గ్‌లోని బ్రౌన్ విగ్రహానికి, సమావే శమందిరంలోని సి.పి.బ్రౌన్ చిత్రపటానికి అతిథులతో కలసి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సి.పి.బ్రౌన్‌లో మనం ఆదర్శంగా తీసుకోవాల్సిన మూడు సద్గుణాలు న్నాయన్నారు. అవి క్రమశిక్షణ, పట్టుదల, నిబద్ధత అని వివరించారు. ఆ లక్షణాలతో సుమారు 15 మంది పండితులను పోషించి కడప గడపలో ఆయన సాహిత్య యజ్ఞాన్ని నిర్వహించారన్నారు. డా జానమద్ది హనుమచ్ఛాస్త్రి ,స్థలదాత సి.కె.సంపత్ కుమార్ లాంటి ప్రముఖులతో కలసి బ్రౌన్ నివసించిన బంగళా శిథిలాలపైనే సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయమనే జ్ఞానసౌధాన్ని నిర్మించి చిరకీర్తుల య్యారన్నారు. విశిష్ట అతిథి, యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ధర్మం దారి తప్పినప్పుడు కృష్ణభగవానుడు ఏవిధంగా అవతరిస్తానన్నాడో అలా ఊపిరి కోల్పోతున్న తెలుగు భాషకు ప్రాణం పోయడానికి సి.పి.బ్రౌన్ దిగివచ్చాడన్నారు. తెలుగు భాషా సాహిత్యా ల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సి.పి.బ్రౌన్ అని అన్నారు. సభాధ్యక్షులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ డేవిడ్ బ్రౌన్, కౌలే దంపతులకు రెండవ సంతానంగా సి.పి.బ్రౌన్ జన్మించార న్నారు. మద్రాసులో శిక్షణలో ఉన్నప్పుడు తొలిసారిగా వెలగపూడి కోదండరామయ్య పంతులు దగ్గర తెలుగు నేర్చుకున్నారన్నారు. ప్రధాన వక్త, స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ విద్వాన్ పసుపులేటి శంకర్ మాట్లాడుతూ తెలుగు వాళ్ళకు ప్రీతిపాత్ర మైన భారత భాగవతాది పురాణ గ్రంథాలను, ప్రబంధ సాహిత్యానికే వన్నె తెచ్చిన మనుచరిత్ర, వసు చరిత్ర లాంటి ప్రబంధాలను పండితులతో పరిష్కరింపజేసి, మొట్టమొదట అచ్చువేయించిన కీర్తి బ్రౌనుదే నన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి స్వాగతం పలుకగా మరో సహాయ పరిశోధకులు డా చింతకుంట శివారెడ్డి వందన సమర్పణ చేశారు.

# ఉల్లాసంగా పూర్వ విద్యార్థుల కలయిక



**మునగపాక, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** 2001-2002 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆరబుపాలెం ముసిలితల్లి కోవెల వద్ద ఆదివారం కలుసుకున్నారు. సుమారు 200 మంది విద్యార్థులు కలిసి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓంపోలు జనసేన గ్రామాశాక అధ్యక్షులు వరసత్య, నాగులాపల్లి మాజీ వైస్ ప్రెసిడెంట్ మొల్లేటి ఆదినారాయణ, ఓంపోలు సెక్రెటరీ మొల్లేటి గంగాధర్, దుబాయి నుండి సరిసా సునీల్, మునగపాక నుండి కనుమనాయుడు, బొడ్డేడ లక్ష్మణ్, పి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మరిడిమాంబా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ..

# నూతన ఆలయ ప్రారంభోత్సవం



**అనకాపల్లి, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** కశింకోట మండలం, సుందరయ్య పేట. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మరిడి మాంబా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మరియు నూతన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనా న్స్, ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజ కవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనస భ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పండుగలా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**మునగపాక, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** మునగపాక గ్రామంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్ర`మం చేయడం జరిగింది. సభ్యత్వం తీసుకుంటే దాని వల్ల కలిగే లాభాల్ని ప్రజలకు వివరిస్తూ మునగపాక పల్లపు వీధి, మెయిన్ రోడ్, సంత బయల ప్రాంతాల్లో సభ్యత్వాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాడి శివ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటకోట శ్రీరామ్ మూర్తి, కాండ్రేగుల పరదేశి నాయుడు, విల్లూరి నర్సింగరావు, భీమ్ నాయుడు, వేగి దేవత నాయుడు, విల్లూరి సాయిరాం, వెలగా మురళి, సూరిశెట్టి అప్పల నాయుడు పాల్గొన్నారు.

# బీచ్‌ని సందర్శించిన నరసాపురం ఆర్డీవో దాసిరాజు



**మొగల్తూరు, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం పేరుపాలెం బీచ్‌ను నరసాపురం ఆర్డీవో దాసిరాజు ఆదివారం ఉదయం సందర్శించారు. ఈ సంద ర్భంగా దాసిరాజు మాట్లాడుతూ పర్యాట కులకు అసౌకర్యం కలగకుండా అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈయన వెంట మొగల్తూరు మండల తాసిల్దార్ రాజ్ కిషోర్, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది గలరు.

# తెలుగుదేశం పార్టీతోనే గుర్తింపు సాధ్యం

### బొడ్డుకు పదవితో పెందుర్తి అభిరాం హర్షం



**కోరుకొండ, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తనయుడు టిడిపి యువనాయకులు పెందుర్తి అభిరామ్ అన్నారు. కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పశ్చిమగోనగూడెం సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఆదివారం జరిగిన కార్తీకమాస అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రుడా చైర్మన్ గా వెంకటరమణ చౌదరి విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తారని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి పెందుర్తి కుటుంబం పనిచేస్తుందన్నారు. తాను స్థానికుడై ఉండటం వల్ల రానున్న రోజుల్లో ఈనియోజకవర్గంలో మరిన్ని సేవలందించే అవకాశం తనకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ ఏ బాధ్యతలు అప్పగించినా పార్టీకి కట్టుబడి పనిచేయడం జరుగుతుందన్నారు. యువతకు చంద్రబాబు, లోకేష్ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని తెలియజేశారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలలో సేవలందిస్తున్నారని తెలియజేశారు. రానున్న రోజుల్లో పెందుర్తి కుటుంబానికి నియోజకవర్గంలో మరింత సేవలందించే అవకాశం లభిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు రొంగల శ్రీనివాస్ దేవిక దంపతులు, తెలగంశెట్టి శ్రీను, కట్టా సత్తిబాబు, కామిశెట్టి దొరబాబు, వల్లేపల్లి దుర్గారావు, మాతా ప్రభు, సూరిశెట్టి చిన్నారి, మట్ట చిన్నవెంకటేశ్వరరావు, కోర్పు బుజ్జి, రాయి సాయిగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ని, ఎంపీ సీఎం రమేష్‌ని కలిసిన

# ఏపీ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ



**అచ్యుతాపురం, నవంబర్ 10(ఆంధ్రపత్రిక):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ని ఎస్టెబిఎల్ నివాసం వద్ద ప్రగడ నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు మరియు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సీఎం రమేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కొరకు, ఎలమంచిలి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని నియోజకవర్గంలో ఉన్న కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### హరిత సహస్ర బీచ్ రిసార్ట్‌లో

# ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



**మొగల్తూరు, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో సుమారుగా 5 కోట్లు నిధులతో నూతనంగా నిర్మించిన హరిత సహస్ర బీచ్ రిసార్ట్ నందు ఆదివారం ఉదయం కత్తులు నాగ వెంకట బల రామ కృష్ణ మూర్తి (రాంబాబు-లక్ష్మీపార్వతి, కత్తుల వీర్రాజు-దివ్య, కత్తులనాగేంద్ర-రుచిత దంపతులు శ్రీ రమా సత్యనారాయణమూర్తి వ్రతం నిర్వహించి అనంతరం లక్ష్మీ గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. పేరుపాలెం చుట్టుప్రక్కల గ్రామాల నుండి లక్ష్మీ గణపతి హోమాన్ని వేలాదిమంది భక్తిశ్రద్ధలతో తిలకించారు.

### వి.ఎమ్.ఆర్.డి.ఎ చైర్మన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన

# టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు డెక్క



**వేపాడ, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** ఇటీవల నామినేటెడ్ పదవుల రెండవ జాబితా విడుదలలో ఇదివరకు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పదవి నిర్వహించిన ఎం.వి. ప్రణయ్ గోపాల్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా నియమించగా వేపాడ మండలంలోని కుమ్మపల్లి గ్రామానికి చెందిన నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు డెక్క ఈశ్వరావు విశాఖపట్నంలోని ఆయన స్వగృహంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీకి తనవంతు కృషి చేసిన యం.వి ప్రణయ్ గోపాల్ కు ఈ పదవి దక్కడం పట్ల గాజువాక నియోజకవర్గం అధ్యక్షులు బొండా రవికుమార్,గాజువాక నియోజకవర్గం సెక్రటరీ కిరణ్ తదితరులు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ప్రణయ్ గోపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు పదవి కట్టబెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జీవితాంతం రుణపడి ఉంటానని అలాగే పార్టీ అభివృద్ధి కోసం నిరంతరంగా శ్రమించి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్‌కు విరాళంగా రూ.50,101



**అయినవిల్లి,నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** అమలాపురం వాస్తవ్యులు శ్రీ గుండు మోగుల స్వామి వారి కుటుంబ సభ్యులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్టనకు విరాళంగా రూ.50, 101/-లు సమర్పించి నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసినారు.

# బహుళ అంతస్తుపై నుంచి జారి పడి యువతి మృతి



**మధురవాడ,నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** జీవిఎంసీ 5వార్డు పరిధిలో సద్గురు సాయినాథ్ కాలనీ దగ్గర ఓ బహుళ అంతస్తుపై నుంచి జారి పడి యువతి మృతి చెందినట్లు పీఎంపాలెం సీఐ జి. బాలకృష్ణ తెలిపారు. 5వ వార్డు శివశక్తినగర్ కాలనీలోని ఓ అపార్టుమెంట్లో జరజాన భద్రాచలం, భార్య ఉషారాణి, కుమారుడు వరాహ రామచలం, కుమార్తె జి గాయత్రి(23) నివసిస్తున్నారు. విదేశీ వాణిజ్య నౌకాదళంలో పని చేస్తున్న భద్రాచలం నెల రోజుల క్రితం విధులు నిమిత్తం యూఎస్ కు వెళ్లారు. నగరంలోని ఓ ప్రయివేటు కళాశాలలో గాయత్రి డిగ్రీ మూడో సంవత్సరం చదువుతోంది.శనివారం ఉదయం నాలుగో అంతస్తులోని తమ ఫ్లాట్ బాల్కనీని శుభ్రపరిచే పనులు చేస్తుంది. ఈ క్రమంలో బాల్కనీకి కొంచెం దిగువన ఉన్న తులసి మొక్కను అందుకునేందుకు కిందకు వంగింది.ఈ క్రమంలో అదుపుతప్పి ప్రమాదవశాత్తు పై నుంచి కిందకు జారి పడింది. ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలైన యువతిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీనిపై మృతురాలి తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# కళ్యాణమండపం నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు భూమి పూజ





బేస్తవారిపేట ,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : ప్రకాశంజిల్లా బేస్తవారిపేట మండలం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అమ్మవారిశాల దేవాలయం ఎదురుగా గల స్థలంలో కళ్యాణ మండపం నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పాల్గొని పూజ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జక్కా వెంకట కుమార్, కళ్యాణ మండపం నిర్మాణ కమిటీ అధ్యక్షులు బాదం సుబ్బారావు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు విశ్వనాధుని జగదీష్ కుమార్, ఆలయ శాశ్వత ధర్మకర్త బొంతల లక్ష్మణ గుప్తా, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు**

# బొలెరో వ్యాన్ బోల్తా





## ఒకటి మృతి,13 మందికి తీవ్ర గాయాలు

అనంతగిరి ,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : దైవదర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బొలెరో వ్యాన్ బోల్తా పడిన సంఘటనలో ఒకరు మృతి చెందగా 13 మందికి తీవ్ర తీవ్ర గాయాలవ్వగా ఏడుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి .విజయనగరం జిల్లా కొత్తవలస మండలం గనిశెట్టిపాలెం గ్రామానికి చెందిన 20 మంది ఓ బొలెరో వాహనంలో ఇటీవలే గంట్యాడ మండలం కొండపర్తి గ్రామంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి ఆదివారం బయలుదేరి వచ్చారు. దైవాన్ని దర్శించుకుని రోజంతా ఆలయంలో సరదాగా గడిపారు.. సాయంత్రం తిరుగు ప్రయాణమవగా అనంతగిరి మండలం ఎన్ ఆర్ పురం గ్రామ సమీపంలో బొలోర వ్యాన్ బ్రేక్ ఫెయిల్ అయి బోల్తా పడింది. ఈ సంఘటనలో .సూరి రెడ్డి కిరణ్ (18) అక్కడకక్కడే మృతి చెందగా ఎస్



భరత్ కుమార్, ఎస్ శివ, ఏ సతీష్ కుమార్, ఎస్ యశ్వంత్ కుమార్, ఎస్ శ్రావణ్ కుమార్, ఎం యోగేశ్వరరావు, ఏ శ్రావణ్ కుమార్, జి సింహాచలం, జై పవన్, బి భరత్ కుమార్, జె లక్ష్మణ్, జే భాస్కరరావు తీవ్ర గాయాలయ్యాలవ్వగా మరో ఏడుగురు కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో హుటాహుటిన శృంగావరపుకోట సిహెచ్సికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం విశాఖపట్నం కేజీహెచ్ కు తరలించారు .ఈ సంఘటనపై అనంతగిరి ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు .

## రాణెమ్మకు వీల్ చైర్‌ను వితరణ చేసిన జనసేన నాయకులు డాక్టర్ యుగంధర్ పొన్న



పాలసముద్రం ,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) :గత ముప్పై సంవత్సరాలుగా బలమైన చాతి నొప్పి వలన నడకను కోల్పోయి., మంచానికి పరిమితమైన రాణెమ్మ 50 సంవత్సరాలు(ఒంటరి మహిళ) ను.,పరామర్శించి, ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని., జనసేన పార్టీ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను బహుకరించిన., జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మరియు రాయల దక్షిణ కోస్తా జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు డాక్టర్ యుగంధర్ పొన్న., ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, నియోజకవర్గ యువజన కార్యదర్శి కోదండన్, మండల కార్యదర్శి ప్రవీణ్, జనసేన పార్టీ నాయకులు రాజేంద్ర బాబు, షణ్ముఖం, దొరసామి రాజు, గుణశేఖర్ రాజు, రామ్మూర్తి, గిరి,జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా ఖాశీమ్ వలి



ఎమ్మిగనూరు ,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గా ఎం ఖాశీమ్ వలి ని ఏపి పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఖాశీమ్ వలి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నమ్మకంతో నియోజకవర్గ ఇంచార్జీగా నియమించినందుకు పార్టీ ఏపి పిసిపి అధ్యక్షులు షర్మిల రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజల మన్ననలతో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఖాశిం వలి ఎంపిక చేయడం శుభపరిణామం ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్ అభినందనలు తెలియజేశారు.

### కే జే పురం గ్రామంలో

## టీడీపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం



పాలసముద్రం ,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : మండలం కేజే పురం గ్రామపంచాయతీలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 కు విశేష స్పందన లభిస్తోంది రెండు వారాల్లో 20 లక్షల మంది పైగా తెలుగుదేశం సభ్యత్వం తీసుకున్నారు రూ.100 తో టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ. 5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంది కార్యకర్తల సంక్షేమానికి కృషి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని టిడిపి సభ్యత్వం తీసుకోవలసిందిగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ డాక్టర్ వి. ఎమ్ థామస్ గారు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గౌరవనీయులు శ్రీ భీమనేని చిట్టిబాబు నాయుడు.

### శెట్టిబలిజలు ఆర్థికంగా

# బలపడేలా కృషిచేస్తా

**సీఎం చంద్రబాబు నమ్మకాన్ని నిలబెడతా**

**ఐదు గీతకులాలను ఒకే తాటిపైకి తీసుకువస్తా**

**మీడియాతో శెటిబలిజ సంక్షేమం, అభివృద్ధి సంస్థ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు...**



రాజమహేంద్రవరం, నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : రాష్ట్రంలోని శెట్టిబలిజలు ఆర్థికంగా బలపడేలా కృషిచేస్తానని రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమం, ఆర్థిక సంస్థ చైర్మన్ గా నియమితులైన కుడుపూడి సత్తిబాబుచెప్పారు. రాష్ట్రంలోని శెట్టి బలిజలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. జె.ఎన్.రోడ్డు హైవే సమీపంలోని తన కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి ఇచ్చారని ఆయన నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు. తనకు ఈపదవి రావడానికి రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు), సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కారణమని కృతజ్ఞతలు తెలిపారు. ఆదిరెడ్డి అప్పారావు తనను మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడి వద్దకు తీసుకువెళ్ళి రాజమండ్రి నాయకులకు శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారని గుర్తు చేశారు. ఈ పదవి కోసం రాష్ట్రంలో ఎంతో మంది పోటీపడినా ఆదిరెడ్డి తండ్రి తనయులు చేసిన కృషి వల్ల తనకు చైర్మన్ పదవిదక్కిందన్నారు. చైర్మన్ గా రాష్ట్రమంతా పర్యటించి ఐదు గీత కులాలను ఒకే తాటిపైకి తీసుకువస్తానని కుడుపూడి సత్తిబాబు చెప్పారు. జగన్ ప్రభుత్వం మాదిరి ఉత్తుత్తి కార్పొరేషన్లు కాదని, ఇప్పుడు తమ ప్రభుత్వం ప్రకటించిన కార్పరేషన్లకు నిధులు కూడా ఇస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు మద్యం షాపుల్లో 10 శాతం గీత కార్మికులకు కేటాయించారని సంతోషం వ్యక్తం చేశారు. యువ నాయకుడు లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో అన్ని కులాలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకుని అధికారంలోకి రాగానే పరిష్కారిస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పుడు పనిచేస్తున్నారని సత్తిబాబు కొనియాడారు.ఇటీవల ఎన్నికల సమయంలో పోలింగ్ కు ముందు శెట్టి బలిజ సాధికార కమిటీ కన్వీనర్ గా రాజమండ్రిలో భారీ సమావేశం నిర్వహించానని తెలిపారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే టీడీపీ జెండా పట్టుకోడానికి కూడా భయపడే పరిస్థితి కల్పించారని వాటిని తట్టుకుని టీడీపీ శెట్టి బలిజ సాధికార కమిటీ ద్వారా తాను పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశానని కుడుపూడి సత్తిబాబు వివరించారు. కాగా రాష్ట్ర నలుమూలల నుండి బీసీ నాయకులు, గీత కార్మికులు వచ్చి కుడుపూడి సత్తిబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు కడియాల వీర భద్రరావు, కదలి రామకృష్ణ, పిల్లి శ్యామ్, చింతపల్లి నాని, మునిని బాబూరావు, దొంగ నాగమణి, కడియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### అభినవ అంబేద్కర్ మహాజన నేత

## మందకృష్ణ మాదిగ మదనపల్లి రాకను విజయవంతం చేద్దాం



కుప్పం ,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) :నవంబర్ 14 న మదనపల్లి కేంద్రం గా జరుగు మాదిగల ఆత్మీయ సదస్సును విజయవంతం చేద్దాంచిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం గడ్డురు గ్రమం ఎస్సీ మాదిగ కాలనీలో సమావేశం నుఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా హాజరైన కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజ్ కుమార్ మాదిగ మరియు %మీర్రా సీనియర్ నాయకులు వెంకటేష్ మాదిగ సంయుక్తంగా మాట్లాడుతూఅభినవ అంబేద్కర్, మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గత 30సంవత్సరాలనుండి షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యాసాధ నకై అలుపెరుగనిపోరాటం చేస్తున్నారని అందులో భాగంగా సమాజానికి కూడా అనేక సంక్షేమ పథకాలు సాధించిపెట్టిన ఘనత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ దని గుర్తు చేశారు మాదిగల విజయవంతం చేయడానికి గాను గ్రామం లోని విద్యార్థుల,యువత, నిరుద్యోగులు,మహిళ లు అత్యధిక సంఖ్యలో పాల్గొని మదనపల్లెలో జరగబోవు సమావేశాని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమం లోఎం ఎస్ పి రామకుప్పంమండల అధ్యక్షులు. గోవిందప్ప మాదిగ. జయప్ప మాదిగ. రవికుమార్. రంగప్ప. వేరప్ప.బాబు. చంద్ర. మహేష్. భానుచందర్. జై రామప్ప. సీనప్ప.పాల్ గుణ. పీజీ బాబు. నేతాజీ . ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆలయాలకు కార్తీక శోభ

## కార్తీక సోమవారానికి ఏర్పాట్లు సిద్ధం



అనపర్తి ,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) :కార్తీక మాసం సందర్భంగా మండల్ పరిధిలో ఆలయాలు కళకళలాడుతున్నాయి. భక్తుల మనోవాంఛలు తీర్చే పరమశివుడు దర్శనం కోసం తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయాలకు వెళ్లి అభిషేకం, దర్శనాలు చేసుకుంటారు. అనపర్తి మండలంలో ప్రధానంగా అనపర్తి, పొలమూరు, మహేంద్రవాడ, కుతుకులూరు ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. దీనికిగాను ఆయా ఆలయాల అధికారులు, కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఇక దుప్పలపూడి, పులగుర్త, పెడపర్తి, రామవరం తదితర ఆలయాలు సైతం కార్తీకం సందర్భంగా విద్యుత్ దీపాలు, అలంకరణలతో ముస్తాబు చేసారు. పొలమూరు లో గల ఉమా రామలింగేశ్వర స్వామి, మదనగోపాలస్వామి ఆలయాల్లో భక్తుల కోసం క్యూ లైన్లు నిర్మించి, ప్రసాద వితరణకు భక్తులు ఏర్పాట్లు చేసారు. అదేవిధంగా గురువారం జరుగనున్న కార్తీక పూర్ణిమ కార్యక్రమానికి దీపోత్సవం జరుపనున్నారు.

**అనపర్తిలో వార్షిక కల్యాణోత్సవం ..**

అనపర్తి పాత ఊరిలో గల ఉమా రామలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణమహోత్సవం సోమవారం నుండి ప్రారంభం కానున్నట్టు ఆలయ ప్రతినిధులు తెలిపారు. ఏటా కార్తీక శుద్ధ ఏకాదశి రోజున స్వామి అమ్మవారికి కల్యాణం జరిపిస్తారు. ఆరు రోజుల పాటు శైవాగమ విధానంలో జరుగనున్న ఈ కల్యాణోత్సవంలో ఆఖరి రోజున శ్రీపుష్ప యాగం జరుగనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా దీపోత్సవ సేవ, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.

## వన సమారాధనలు సమాజ ఐక్యతకు దోహదం



అనపర్తి, నవంబర్ 10, ( ఆంధ్ర ప్రతిక) : కార్తీక వన మహోత్సవం సందర్భంగా ఏటా నిర్వహించే వనసమారాధనలు ఆధ్యాత్మికతతో పాటు ఐక్యతను పెంపెందించేందుకు దోహదపడతాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోస్తా ఆంధ్ర రెడ్డి హెల్త్ హెల్ప్ లైన్ ప్రతినిధులు ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనపర్తి మండలం దుప్పలపూడిలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తో పాటు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి, మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాప్ రెడ్డి, సెంట్రల్ కాటన్ బోర్డ్ మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాసరెడ్డి ,టిడిపి యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు నియోజకవర్గం రెడ్డి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి అన్న ప్రసాద వితరణకు బొగ్గవరపు సత్యనారాయణ రూ. 51,116 విరాళం

అయినవిల్లి, నవంబర్ 10, (ఆంధ్ర ప్రతిక) : రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ బొగ్గవరపు సత్యనారాయణ గారు వారి కుటుంబ సభ్యులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్నప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా ?.51,116/- లు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసినారు.



### టీడీపీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో

# మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి





అమడగూరు,నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : టీడీపీ సభ్యత్వం తీసుకున్న పార్టీ కార్యకర్తకు 100 రూపాయలతో రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవీ కళ్యాణ మండపంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...భవిష్యత్ లో సభ్యత్వం ఉన్న వారికే పార్టీలో పదవులు లభిస్తాయని అన్నారు.ఇందులో పార్టీ ఎలాంటి రాజీ పడదని అన్నారు.రూ.100 టీడీపీ సభుత్వంతో రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఏకైక ప్రాంతీయ పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని సగర్వంగా చాటి చెప్పవచ్చునని అన్నారు.పుట్టపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 15000 సభ్యత్వాలు నమోదు చేశారని ఇది లక్ష సభ్యత్వాలు నమోదు చేసే విధంగా లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.టీడీపీ సభ్యత్వం ఉన్న వారికి టీడీపీలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ప్రతి టీడీపీ కార్యకర్తకు టీడీపీ సభ్యత్వ కార్డు రక్షణ కార్డులాంటిదన్నారు.ఇకపై సభ్యత్వం ఉండి పార్టీకి పనిచేసిన కార్యకర్తకే తగిన గుర్తింపు ఇస్తానని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు.సభ్యత్వ కార్డు ఉన్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం దహన సంస్కారాల కోసం రూ.10వేలు సౌకర్యం ఉంటుందని తెలిపారు.టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పుట్టపర్తి నియోజవర్గాన్ని ఆంధ్రప్రదేశ్ లో అగ్రభాగంలో నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,ఏపీ ఫైనాన్స్ అర్బన్,కార్పొరేషన్ డైరెక్టర్ కాలేనాయక్,యువ నాయకుడు శ్యాంబాబు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి,రామచంద్ర,రాజారెడ్డి,గోవిందు,రామకృష్ణ,తుమ్మల్ రెడ్డి,శివారెడ్డి,స్టోర్ డీలర్ రాజారెడ్డి,అంగడి అమర,తెలుగు యువత కృష్ణారెడ్డి,టైలర్ రామంజులు, చంద్రశేఖర,బజంత్రీ మూర్తి,డి.అశోక్, చంద్రమోహన్, ఐటిడిపి శ్రీనివాస్,స్టూడియో మూర్తి,ప్రభాకర్ రెడ్డి,నంజప్ప,బాలకృష్ణ,రమణ,టిఎన్ఎస్ఎఫ్ రామంజులు నాయుడు,మండల మహిళా అధ్యక్షురాలు గాయత్రి,మహిళలు, నాయకులు,పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.,

### సత్య సాయిబాబా బోధనలు

# అనుసరణీయం ఆకుల రామకృష్ణ

**కన్నుల పండుగగా సత్యసాయి మహా మంగళ హారతి**

రావులపాలెం, నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : మానవాళి అభ్యున్నతికి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధనలు ఎంతగానో దోహదం చేస్తాయని రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు రావులపాలెం శ్రీ సత్య సాయి అష్టదళ పుష్పం (సేవ కేంద్రం)లో నిర్వహించిన ప్రపంచవ్యాప్త సత్యసాయి అఖండ దివ్య నామ సంకీర్తన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆకుల రామకృష్ణ భగవాన్ సత్య సాయి బాబా చిత్రపటానికి మహా మంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా సేవే పరమావధిగా ఎన్నో సేవా కార్యక్రమాలను సేవా సంస్థలను స్థాపించారని సాయిబాబా మన మధ్యన లేనప్పటికీ నిరంతరంగా సత్యసాయి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా కేంద్రంలో విశేష సేవలు అందిస్తున్న పలువురిని దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా సేవా కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత కుట్టు శిక్షణ, మెడికల్ క్యాంప్స్ తదితర సేవా కార్యక్రమాలు చేపట్టటం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు అనంతరం సేవా సంస్థ చైర్మన్ కొవ్వూరి వివేకానంద రెడ్డి ఆకుల రామకృష్ణను సత్కరించి బాబా వారి చిత్రపటాన్ని అందజేశారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత ఇసుక పాలసీలేక భవన కార్మికులు వలసలు

**రోడ్డు బైఠాయించిన భవన నిర్మాణ కార్మికులు**

ఎమ్మిగనూరు. నవంబర్ 10, (ఆంధ్ర పత్రిక ) : కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఉచిత ఇసుక పాలసీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఇసుక ఉచిత పాలసీ లేక పోవడంతో భవన నిర్మాణ కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసలు బాట పట్టారని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యూ.వీరేష్ పేర్కొన్నారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు రోడ్డు పై బైఠాయించిన భవన నిర్మాణ కార్మికులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ గొంతుకు ఉరితాడు బిగించుకుని నిరసనలు వెల్లువెత్తారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యు. వీరేష్ మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం లేక ఎమ్మిగనూరు నియోజవర్గంలో ప్రజలు ఇల్లు నిర్మాణాలను చేపట్టకపోవడంతో చేతికి పని లేక పూట గడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనికి వెళ్లితే పూట గడవని నిస్సహాయ స్థితిలో భనవ నిర్మాణ కార్మికులు దుస్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి సమావేశాలలో ప్రజలే స్వయంగా వెళ్ళి తమ వాహనాలతో ఇసుకను తీసుకువచ్చని పదే పదే చెప్పిన మాట ప్రకటనలకే పరిమితం అయ్యాయని తెలుస్తోంది. కేవలం అధికార పార్టీ నాయకులకు కనుసైగలలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని, పైగా ఇసుక రవాణా లో పోలీస్ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు సహకరించడం బాధాకరమన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక 4000 ఉంటే, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ట్రాక్టర్ ఇసుక 4500 లకు ఇస్తున్నారని తెలిపారు. కాబట్టి భవన నిర్మాణ కార్మికుల తక్షణమే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమయుల్లా, భవన కార్మిక సంఘం నాయకులు నాగరాజు , నరసింహులు,సుంకన్న, రామాంజనేయులు, నరసప్ప,రవి,వీరేష్,జగన్నాథ్, హనుమంతు,శ్రీనివాసులు, వెంకటేష్,రంగస్వామి, మునుస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయం చేసుకుంటా... ముందుకు నడిపిస్తా...

**కార్యకర్తలు ఎవరు అధైరా పడవలసిన అవసరం లేదు**
**ఏ ఒక్క కార్యకర్త వదులుకోవటానికి నేను సిద్ధంగా లేను**
**కేసులు పెట్టి మిమ్మల్ని భయపెడితే మీ అండగా నేనుంటా**
**ఏ ఒక కార్యకర్త కూడా తప్పు చేయొద్దు**
**దొంతి రెడ్డి వేమారెడ్డి**



**మంగళగిరి నవంబర్ 10 (ఆంధ్రపత్రిక) :** మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి పెదవడ్లపూడి గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చినా తరువాత గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలు ఇబ్బందికి గురిచేసున్నారుని అనేక ఇబ్బందిలు ఎదుర్కొంటున్నామని కార్యకర్తలు, నాయకులు తెలియజేయగా వేమారెడ్డి మాట్లాడుతూ. కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని ఈ కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులకి భయపడాల్సిన అవసరం లేదని సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేయొద్దని తప్పు మీ వైపు లేకపోతే మీ కోసం నేను ఎంత దూరమైనా వస్తాను ఏ ఒక్క కార్యకర్త కూడా తప్పు చేయవద్దని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మంగళగిరి నియోజకవర్గంలో బలోపేతం చేయాలని. ఏ ఒక్క కార్యకర్తను వదులుకోవటానికి నేను సిద్ధంగా లేనని అన్నారు. పార్టీకి అందరూ కావాలి అందరితో సమన్వయం చేసుకొని పార్టీని ముందుకు నడిపిస్తాను అని స్పష్టం చేశారు.

# కూలి పోయే స్థితిలో బ్రిటిష్ బ్రిడ్జి

**చరిత్ర గలిగిన బ్రిడ్జ్‌ని పట్టించుకునే నాధుడే కరువయ్యారు**
**ఎంతో చరిత్ర గలిగిన బ్రిడ్జ్‌కి చెదలు**



**బాపట్ల, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** పిట్టలవాని పాలెం మండలం అంటే అటు స్వతంత్ర ఉద్యమం లోను, ఇటు రాజకీయ రంగం లోను, ఇటు వ్యాపార రంగంలోనూ ఎంతో ప్రత్యేకతఉంది. ఎంతో మంది ఈ మండలం నుండి నాయకులుగా ఎదిగి ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. ఈ క్రమంలో ఇంత ప్రతిష్టాత్మకంగా ఉన్న మండలం పై అధికారులు సీత కన్ను వేస్తున్నారు. అబివృద్ధి అంటే ఏమిటో తెలియని స్థితి కి చేరుకున్నారు. ఇక్కడ నుండి ఇప్పుడు బాపట్ల నియోజకవర్గ ను పాలిస్తున్న శాసన సభ్యులు ఉన్న అధికారుల పని తీరు సర్వత్రా విమర్శలు గుప్పిస్తుంది. దీనికి నిదర్శనమే పిట్టల వాని పాలెం మండల కేంద్రం లోని బ్రిడ్జ్. ఈ బ్రిడ్జ్ రేపల్లె, ఖజిపాలెం తదితరుల గ్రామాలకు వెళ్ళటానికి ప్రధానంగా ఉంది. దీని నిర్మాణం నిజాంపట్నం కాలువ మీద సుమారుగా1930వ సంవత్సరం లో బ్రిటిష్ ప్రభుత్వం చేపట్టింది.

దీనితో రవాణా వ్యవస్థ ఎంతో మెరుగుపడింది. అప్పటి నుండి ఇప్పటి వరకు నిర్విరామంగా రవాణా వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందింది. ఎంతో మంది అధికారులు ఈ బ్రిడ్జ్ మీద నిత్యం తిరుగుతూ ఉంటారు కానీ శిథిలావస్థకు చేరిన ఈ బ్రిడ్జ్ ఎవరికి కనబడకపోవటం ఎంతో శోచనీయం.ఇప్పుడు ఈ బ్రిడ్జ్ కి ఒక రంధ్రం ఏర్పడింది. మరమ్మత్తులు చేసే నాధుడే కారువయ్యారు. ఇప్పుడు ఇది కూలితే ప్రధాన రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వాటిల్లుటింది. ఇప్పటికన్న సంబంధిత అధికారులు మేల్కొని మరమ్మత్తులు చేయాలి అని మండల ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

# బద్దం అశోక్ రెడ్డి అరెస్ట్

- అసభ్యకరంగా పోస్టులు పెట్టినందుకు అదుపులోకి తీసుకున్న పోలీసులు.
- మహిళల్ని కించపరిచేలా పోస్ట్ లు పెట్టారని వెల్లడించిన డిఎస్పి మురళీకృష్ణ
- ఇటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక



**మంగళగిరి నవంబర్ 10 (ఆంధ్రపత్రిక) :** తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ ముఖ్య నాయకులపై, మహిళా నాయకురాలిపై అసభ్యకరంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వైఎస్ఆర్ సీపీకి చెందిన బద్దం అశోక్ రెడ్డిని మంగళగిరి రూరల్ పోలీసులు ఆదివారం రాత్రి అరెస్ట్ చేశారు. ఫోటోలను మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియా లో అప్లోడ్ చేస్తూ, వారి మనోభావాలను కించపరస్తూ, సమాజములో విభిన్న వర్గాల మధ్య, కులాల మధ్య గొడవలు సృష్టించి తద్వారా శాంతిభద్రతలకు భంగం వాటిల్లే విధముగా పోస్టులు పెడుతున్నారని తమ విచారణలో తేలిందని డిఎస్పి మురళీకృష్ణ విలేకరులకు తెలిపారు. నిందితుడిని మీడియా ముందు హాజరు పరిచారు. వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా వింగ్ లో అశోక్ రెడ్డి యాక్టివ్ గా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తముగా పలు కేసులలో నిందితుడైన తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్ జిల్లా, మెండోరా కు చెందిన బద్దం అశోక్ రెడ్డి ని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ పర్యవేక్షణలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మంగళగిరి కోర్ట్ లో హాజరు పరచగా అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు. అతని మీద ఆసబ్యకరమైన పోస్ట్ లు పెట్టినందుకు గాను రాష్ట్ర వ్యాప్తముగా పలు పోలీసు స్టేషన్ లలో కేసులు నమోదయాయని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ లను అవమానించేలా కించపరుస్తూ, పోస్టులు పెట్టినట్లు నిర్ధారణ అయిందని అన్నారు.సోషల్ మీడియాలో ఆసబ్యకరమైన పోస్ట్ లు పెట్టేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని, సమాజములో విభిన్న వర్గాల మధ్య, కులాల మధ్య గొడవలు సృష్టించి తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధముగా పోస్ట్ లు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని మంగళగిరి డి.ఎస్.పి మురళీకృష్ణ హెచ్చరించారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# రుడా చైర్మన్ బొడ్డుకు అడుగడుగునా ఘనస్వాగతం

**దోసకాయలపల్లి కాపవరం సెంటర్లలో బ్రహ్మరథం**

**ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతో కలిసి బొడ్డు రాక**



**కోరుకొండ, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణచౌదరికి రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్పొరేషన్ (రుడా) చైర్మన్ పదవి దక్కడంతో ఆదివారం ఎన్డీఏ పార్టీ శ్రేణులు ఆయనను ఘనంగా స్వాగతించారు. రుడా చైర్మన్గా ఎంపికైన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన బొడ్డు వెంకటరమణ చౌదరికి రాజానగరంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. రాజానగరం నుండి నరేంద్రపురం, నందరాడ, దోసకాయలపల్లి, కోరుకొండ కాపవరం సెంటర్ లలో పార్టీ శ్రేణులు, ఎన్డీఏ కూటమి నాయకులు బ్రహ్మరథం పట్టారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణతో కలిసి బొడ్డు వెంకటరమణ చౌదరి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ కూటమి నాయకులతో భారీ ర్యాలీగా చేరుకున్నారు. ఈసందర్భంగా దోసకాయలపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము, మార్ని బుజ్జి, గ్రామ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ అభయాంజనేయస్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా కోరుకొండ చేరుకున్నారు. ఈసందర్భంగా కాపవరం సెంటర్లో సీనియర్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ తెలగంశెట్టి వెంకటలక్ష్మి శ్రీను ఆధ్వర్యంలో బాణాసంచా కాల్పులు, పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కాపవరం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి బొడ్డు వెంకటరమణ చౌదరి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా చారిత్రక ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి చేరుకుని స్వామివారి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం పురస్కరించుకుని సీనియర్ టిడిపి నాయకులు రొంగల



శ్రీనివాస్ దేవిక దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక అన్నదాన కార్యక్రమంలో వెంకటరమణచౌదరి పాల్గొన్నారు. ఈసందర్భంగా దోసకాయలపల్లి గ్రామంలో బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, తనకు ఈబాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా సహకరిస్తానని తెలియజేశారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, వెంకటరమణచౌదరి రాజనగరం శాసనసభ సీటును ఆశించారని, ఎన్డీఏ కూటమిలో ఆ సీటు తనకు రావడంతో, రాజమహేంద్రవరం ఎంపీ సీటు ప్రయత్నించ్చారని, అది కూడా కూటమిలో బిజెపికి ఇవ్వడంతో ఎక్కడా నిరుత్సాహాన్ని గురికాకుండా, పార్టీ ఆదేశాలకు కట్టుబడి, ఇక్కడ నా విజయం, అక్కడ పురందేశ్వరి విజయం కోసం ఆయన తన శక్తివంచన లేకుండా శ్రమించారని తెలియజేశారు. దీనితో చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆయనకు రుడా చైర్మన్ పదవి బాధ్యతలు ఇచ్చారని, ఈచైర్మన్ పదవి ఇవ్వడం వల్ల ఆయన ఏడు నియోజకవర్గాల్లో ఎన్నో సేవలందించే అవకాశం ఉందని, అంతేకాకుండా వచ్చే పుష్కరాలలో ఈనియోజకవర్గఅభివృద్ధికి వెంకట్ రమణ చౌదరి సహక సహకరిస్తారని తెలియజేశారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు రుడా పదవి బొడ్డుకు ఇవ్వడంతో ఎంతో సంతోషిస్తున్నామన్నారు. బొడ్డు వెంకటరమణ చౌదరి పర్యటన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే కేశవరావు, తెలగంశెట్టి శ్రీను, కందుల బాబు రాయుడు, అడపా వీరబాబు, మార్ని రాము, గంగిశెట్టి చంటిబాబు, దారా రాము, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, వల్లేపల్లి దుర్గారావు, కొండేటి ధర్మరాజు, మారిశెట్టి రమణ, జనసేన పార్టీ నాయకులు వేగిశెట్టి రాజు, బదిరెడ్డి దొర, నాతిపాం దొరబాబు, టీడీపీ నాయకులు కట్ట సత్తిబాబు, మాత ప్రభు, సూరిశెట్టి చిన్నారి, కొయ్య సామ్యూల్ , దూది కాంతారావు,కర్రి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.



**అంతర్జాతీయ ఓపెన్ మాస్టర్**

# అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్

**అభినందించిన ఎంపీ కృష్ణ ప్రసాద్**



**బాపట్ల, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** అంతర్జాతీయ ఓపెన్ మాస్టర్ అథ్లెటిక్స్ లలో హై జంప్ నందు గోల్డ్ మెడల్, ట్రిపుల్ జంప్ పోటీలలో కాంస్య పతకం సాధించారు గుంటూరు వెంకట్రావు. వివరాల్లోకి వెళితే రేపల్లె నియోజకవర్గం, నగరం మండలం, బెల్లం వారి పాలెం గ్రామానికి చెందిన గుంటూరు వెంకట్రావ్ మలేషియా లో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ మాస్టర్ అథ్లెటిక్స్ లలో హై జంప్ నందు గోల్డ్ మెడల్, ట్రిపుల్ జంప్ పోటీలలో కాంస్య పతకం సాధించి స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారుడిని అభినందించి సత్కరించారు లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్.కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , అనగాని శివ ప్రసాద్ మరియు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కళలకు పుట్టినిల్లు అద్దంకి పుట్టంరాజు



**అద్దంకి నవంబరు10( ఆంధ్ర పత్రిక):** పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల కళాపురస్కార సభ స్థానిక మారంవారి సేవాసదన్ లో ఆదివారం గాడేపల్లి దివాకర దత్తు అధ్యక్షత వహించారు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ అద్దంకి ప్రాంతం కళలకు పుట్టినిల్లు అని అన్నారు అద్దంకి శ్రీరామ్మూర్తి మొదలు బండారు రామారావు పుట్టంరాజు శంకరరావు అద్దంకి మాణిక్యాలరావు నేటి మిద్దెబోయిన ఆంజనేయరాజు వంటి నటులు తమ నటనా వైదుష్యంతో అద్దంకి ప్రాంతానికి ఖ్యాతిని తెచ్చిన విషయాన్ని ప్రశంసించారు జానపద పురాణ పాత్రల్లో అద్భుతంగా నటించి రంగస్థల రంగానికి ఎనలేని ఖ్యాతి తెచ్చిన వారిలో ఆంజనేయరాజు ఒకరని పేర్కొన్నారు దివాకర్ దత్తు మాట్లాడుతూ కళే దైవంగా జీవనోపాధిగా బ్రతుకు వెళ్ళదీసిన ఈ వృత్తికళాకారులును గుర్తించి వీరికి కేంద్ర ప్రభుత్వాలు కళాకారుల పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారుసినిమా బుల్లితెరల ఆవిర్భావం వల్ల కళాకారుల జీవన పరిస్థితులు అధ్వానంగా మారాయని మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కళలను బ్రతికించుకోవాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఉందని డి.వి.యం. సత్యనారాయణ పేర్కొన్నారు పండగలు తిరునాళ్ళు జాతర్లలో నాటక ప్రదర్శనలు తగ్గిపోవడం వల్ల రంగస్థల కళాకారులు కూలిపనులకు వెళుతున్నారని వారణాసి రఘురామశర్మ ఆవేదన వ్యక్తం చేశారు ఒకప్పుడు బండ్లు కట్టుకుని వచ్చి తెల్లవార్లకు డ్రామాలు చూసే రోజులు ఉండేవి ఇప్పుడు అలాంటి రోజుల మళ్ళీ రావాలంటే సమాజం తన బాధ్యతని గుర్తించుకోవాలి అని డా. యు. దేవపాలన అన్నారుఈ సందర్భంగా పలువురు వక్తలు మిద్దెబోయిన వారి కళారంగ సేవలను సభకు పరిచయం చేశారు మిద్దెబోయిన ఆంజనేయ రాజుకు పుట్టంరాజుబుల్లెయ్య రామలక్ష్మమ్మల కళాపురస్కార ద్రవ్యం అయిదువేల రూపాయలు పట్టుబట్టలు జ్ఞాపికలను పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి శైలజ అందించి ఘనంగా సత్కరించారు ఆంజనేయరాజు మాట్లాడుతూ ట్రస్టుపక్షాన ఆంధ్రప్రదేశ్ లోని మహామహులైన కళాకారులను సత్కరిస్తున్నారు అదేకోవలోతనను కూడా గుర్తించి పురస్కారం అందించినందుకు కృతజ్ఞతలను తెలియచేశారు ఈ కార్యక్రమంలో చప్పిడివీరయ్య మురళీసుధాకర రావుమలాది శ్రీనివాస రావు,పి.సి.హెచ్. కోటయ్య,తన్నీరు నాగేశ్వర రావు ఆర్.వి.రాఘవరావు.అడుసుమల్లి అనంత కోటేశ్వరరావ కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు,ఆకుల చినయోగయ్య, షేక్ మస్తాన్ మారం రామకోటేశ్వరరావు ఆర్.వి రాఘవరావు నిమ్మరాజు నాగేశ్వర రావు మలాది శ్రీనివాస రావు కూరపాటి రామకోటేశ్వరరావు మిద్దెబోయిన గోపాలకృష్ణ మంచికలపాటి రాధాకృష్ణ మూర్తి,ధేనువకొండ సుబ్బారావు అంగలకుర్తి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

# చైర్మన్‌గా హేమలత...



**బాపట్ల, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ హ్యాండ్లూమ్ కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా నూతనంగా నియమితులయ్యారు సజ్జా హేమలత. సందర్భంగా ఆమె ఆదివారం లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ ఆమెను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**-రెండు బైక్‌లు ఢీ**



**ఎమ్మిగనూరు. నవంబర్ 10 (ఆంధ్ర పత్రిక)** నందవరం మండల పరిధిలోని హలహార్వి గ్రామంలో సమీపంలో ఉన్న ధర్మపురం గ్రామం నేషనల్ హైవే రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొక్కరు తీవ్ర గాయాలు అయ్యాయి.





ఆదివారం రాత్రి రెండు ఎదురెదుగా వస్తున్న రెండు బైక్ లు ఢీ కొని రెండు ప్రాణాలు కోల్పోయి మరో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రికి తరలించారు. వివరాలు మృతులు పెద్ద కడుబూరు మండలం జాలవాడి గ్రామానికి చెందిన దావీదు. పట్టణానికి చెందిన ఇర్ఫాన్ వీరిద్దరినీ గుర్తించారు. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ఇచ్చిన హామీలు ఏవి..?

(మొదటిపేజీ తరువాయి)

ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ అని మండిపడ్డారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి.ఏపీలో పాలన చేతకాక చంద్రబాబు చేతులెత్తేశాడని కామెంట్స్ చేశారు.ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..చంద్రబాబు.. పాలన చేతకాక చేతులెత్తేశాడు.అక్రమ కేసులు.. నిర్బంధాలు.. చిత్రహింసలు.. రాజకీయ హత్యలు. చంద్రబాబు రాష్ట్రంలో కొత్త రాజకీయ క్రీడకు తెర లేపాడు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న వారిపై చంద్రబాబు ఆయన తనయు డు లోకేష్ చేస్తున్నది 'ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్'(వ్యవస్థీకృత నేరం).ప్రజా సమస్యలను పక్కదోవ పట్టిస్తూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. 40ఏళ్ల ఇండస్ట్రీగా చెప్పుకునే చంద్రబాబు.. పాలన చేతకాక చేతులెత్తేశాడు అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కొనసాగుతున్న ఐటీ సోదాలు

(మొదటిపేజీ తరువాయి)

సోదాల్లో విలువైన ఫైల్స్ స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఐదు రోజులుగా గ్రంధి శ్రీనివాస్ పాటు ఆయన బంధువులు, అనుచరులు ఇళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.అయితే ఆదివారం సైతం ఐటీ అధి,కారులు దాడులు కొనసాగించారు. చెన్నై నుంచి వచ్చిన అధి,కారులు గ్రంధి శ్రీనివాస్ ఇంటితో పాటు భీమవరంలోని పలు వురు ప్రముఖుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిం చారు.ఈ తనిఖీల్లో భారీగా నగదు, కీలక ఫైల్స్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. అయినా సరే ఇంకా అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో గ్రంధి శ్రీనివాస్కు పలు వ్యాపారాలు ఉన్నాయి. పన్నులు ఎగవేశారన్న ఆరోపణల నేపథ్యంలో చెన్నైకు చెందిన ఐటీ అధికారులు గ్రంధి శ్రీనివాస్‌తో పాటు ఆయన బంధువులు, వ్యాపార భాగస్వాముల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిస్తున్నారు.

# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావుకు సముచిత గౌరవం లభించింది. ఏలూరు ప్రభుత్వ వైద్యకళాశాలకు ఆయన పేరు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఏదైనా ప్రభుత్వ వైద్య కళాశాలకు ఎల్లాప్రగడ సుబ్బారావు పెట్టాలనే ప్రతిపాదనను పరిశీ లించాలని వైద్య ఆరోగ్యశాఖను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించిన విషయం తెలిసిందే. తాను చేసిన ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించినందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సీఎంకు ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రపంచానికి పలు ఔషధాలు అందించిన శాస్త్రవేత్త సుబ్బారావు స్వస్థలం భీమవరం. ఆయన రాజమహేంద్రవరంలో చదువుకున్నారు. కాబట్టి కొత్తగా ఏర్పాటు చేసిన ఏలూరు, రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఒక దానికి ఆయన పేరు పెడితే సముచితంగా ఉంటుంది. తొలి టెట్రాసైక్లిన్ యాంటీ బయోటిక్ 'అరియోమైసిన్'ను సుబ్బారావు కనుగొన్నారు. బోద, క్షయ వ్యాధుల కట్టడికి ఔషధాలు రూపొందించారు. క్యాన్సర్ చికిత్సలో కీమోథెరపీకి వాడే తొలితరం డ్రగ్‌ను అభివృద్ధి చేశారు' అని పేర్కొన్నారు.

# 11 నుండి డిసెంబరు 25 వరకు భవానీ దీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభం కానున్నాయి. దేవస్థాన వైదిక కమిటీ వారి సూచనల మేరకు నిర్ణయం తీసుకున్నారు. 11.11. 2024, కార్తీక శుద్ధ దశమి/ఏకాదశి రోజున ఉ. గం.07-00లకు శ్రీ భవానీ మండల దీక్షాధారణలు ప్రారంభం కానున్నాయి. 15.11.2024: కార్తీక పూర్ణిమ రోజున శ్రీ భవానీ మండల దీక్షాధారణలు సమాప్తి ఉంటుంది.01.12.2024న శ్రీ భవానీ అర్ధ మండల దీక్షాధారణలు ప్రారంభం కానున్నాయి. 05.12.2024 శ్రీ భవానీ అర్ధ మండల దీక్షాధారణలు సమాప్తి ఉంటుంది. 14.12. 2024 మార్గశిర పూర్ణిమ (రాత్రి గల) రోజున "కలశ జ్యోతి" ఉత్సవము శ్రీ శృంగేరి శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి), సత్యనారాయణపురం, విజయవాడ నుండి సా. గం.06-30 ని.లకు బయలుదేరి నగరో త్సవముగా శ్రీ అమ్మవారి దేవస్థాన మునకు చేరును. డిసెంబరు 21 నుంచీ 25 వరకు దీక్ష విరమణలు ఉండనున్నాయి. డిసెంబరు 25న మహా పూర్ణాహు తితో భవానీ దీక్షలు సమాప్తం కానున్నాయి. డిసెంబరు 21 నుంచీ 25 వరకూ ఆర్జిత సేవలు ఏకాం తంగా జరుగునున్నాయి.

# డెమోక్రట్లకు విరాళాలివ్వండి..

(మొదటిపేజీ తరువాయి)

పలు వార్తాసంస్థల్లో కథనాలు వెలువ డ్డాయి.'2020 అధ్యక్ష ఎన్నికల్లో రికార్డు స్థాయిలో విరాళాలు సేకరించి పోరాడిన డెమోక్రట్ల వద్ద డాలర్లు లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఈ క్లిష్ట సమయంలో వారికి ఆర్థిక సాయం అందించాలని నా మద్దతుదారులను కోరుతున్నా" అంటూ ట్రంప్ వ్యంగ్యంగా స్పందించారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 1 బిలియన్ డాలర్లకు పైగా ప్రచార విరాళాలు సేకరించారు. ఈ క్రమంలో ఎన్నికలు ముగిసే సమయానికి 20 మిలియన్ డాలర్లు అప్పులో ఉన్నట్లు పలు కథనాలు వెలువడ్డాయి. విక్రేతలకు, సిబ్బందికి సంబంధించిన చెల్లింపుల్లో ఆమె ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అందులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తాజా వ్యాఖ్యలు చేశారు.

# మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు

(మొదటిపేజీ తరువాయి)

కారణంగా మాస్కోలోని డొమోడెడోవో, జుకోవో విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ దాడుల కారణంగా ప్రాణ నష్టం జరగలేదని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు.కాగా కొద్ది రోజులుగా రష్యా ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులను కొనసాగిస్తూనే ఉంది. క్షిపణులు, డ్రోన్లు, బాంబులతో రష్యా దళాలు విరుచుకుపడుతున్నాయి. తాజా ఘటనల్లో ఒకరు మృతి చెందగా, 38 మంది గాయపడ్డారు. వీటికి ప్రతీకారంగా ఉక్రెయిన్ ఎదురు దాడులకు పాల్పడుతోంది.

# కెనడాలో యథావిధిగా ఎస్‌బీఐ సేవలు

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రణ సంస్థల విధానంలో ఎటువంటి మార్పు కనపించలేదు. కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయి. మేం అక్కడ స్థానిక బ్యాంకులలో ఒకటిగా పరిగణిస్తున్నట్లు భావిస్తున్నా. మా వాణిజ్య కార్యకలాపాలు స్థానిక వాతావరణంలోనే ఉంటాయి" అని ఎస్‌బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టి పేర్కొన్నారు. కెనడాలో 1982 నుంచి ఎస్‌బీఐ సేవలు అందిస్తోందని.. అందుకే లోకల్ బ్యాంక్‌గా పరిగణిస్తున్నారని చెప్పారు. కీలక సేవల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవడానికి అన్ని మార్గాల్లో ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.మా సరిహద్దుపై ఓ కన్నేసి ఉంచాం: ట్రూడో ప్రభుత్వంటొరంటో, బ్రాంప్టన్, వాంకోవర్‌లతో పాటు మొత్తంగా కెనడాలో ఎనిమిది బ్రాంచీల ద్వారా ఎస్‌బీఐ సేవలందిస్తోంది. ఇదిలా ఉంటే, భారత్‌పై కెనడా చేసిన ఆరోపణలతో దాదాపు ఏడాది కాలంగా ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇటీవల దౌత్యవేత్తలపై బహిష్కరణ వేటు వేయడంతో ఇవి మరింత క్షీణించిన సంగతి తెలిసిందే.

# పదవులను బాధ్యతగా భావించాలి..

(మొదటిపేజీ తరువాయి)

తెలి పారు. పదవులను బాధ్యతగా భావించి ప్రజల కోసం నాయకులు పనిచేయాలని వారికి సూచించారు.పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా పదవులు ఇచ్చామని వెల్లడించారు. 30 వేల దరఖాస్తులు పరిశీలించి తగిన వ్యక్తికి తగిన గౌరవం విధానంతో అవకాశం కల్పించామన్నారు. వేధింపులకు గురైన వారికి, మహిళలు, యువతకు అవకాశాలు.. సమర్థత చాటిన బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి పదవులు ఇచ్చామన్నారు.పొలిటికల్ గవర్నెన్స్‌లో భాగంగా ఎంపికలు జరిగాయని.. పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నామినేటెడ్ పదవులు పొందిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నామినేటెడ్ పదవుల మొదటి లిస్టులో 20 ఛైర్మన్ పోస్టులు, ఒక వైస్ ఛైర్మన్ పోస్టును ప్రభుత్వం భర్తీ చేసింది. రెండో లిస్టులో ఏకంగా 62 మందికి ఛైర్మన్ పదవులు, సలహాదారు పదవులు కట్టబెట్టిందన్నారు. 60 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు కాగా క్యాబినెట్ హోదాతో రెండు సలహాదారు పోస్టులు ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు.

## షేక్ హసీనాను స్వదేశానికి రప్పించేందుకు

# ఇంటర్ పోల్ హెల్ప్ కోరిన బంగ్లా

**దిల్లీ,నవంబరు 10 :** భారతదేశం నుండి బాంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను రప్పించడానికి బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వం ఏకంగా ఇంటర్ పోల్ సహాయం కోరుతుందట. హసీనా ప్రస్తుతం పరారీలో ఉందని అక్కడి ప్రభుత్వం ఆరోపిస్తోంది.ఆమెను స్వదేశానికి రప్పించడంలో ఇంటర్‌పోల్ సహాయాన్ని కోరుతున్నామని, ఆమె మీద ఉన్న ఆరోపణలకు విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని మధ్యంతర ప్రభుత్వం తెలిపింది.షేక్ హసీనా, ఆమె పార్టీ నాయకులు విద్యార్థుల ఉద్యమాన్ని క్రూరంగా అణచివేయాలని ఆదేశించారని ఆరోపణలను ఎదుర్కొంటున్నారు, దీని ఫలితంగా జూలై-ఆగస్టు నిరసనల సమయంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్యమం తర్వాత పెద్ద ఎత్తున తిరుగుబాటుకు దారి తీసి, హసీనా ఆగస్టు 5న రహస్యంగా భారత్‌కు వచ్చేసింది. నిరసనల సమయంలో 753 మంది మరణించారని ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రస్తుత బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనికి షేక్ హసీనా తీసుకున్న నిర్ణయాలే కారణమని ఆరోపిస్తోంది ప్రస్తుత ప్రభుత్వం.

# నేడు ఎపి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. ఈ బడ్జెట్ లోనూ సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వనుంది. అదే సమయంలో మహిళల పథకాల పైన క్లారిటీ ఇవ్వనున్నారు. ప్రభుత్వ బడ్జెట్ లో ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు రేపు (సోమవారం) ప్రారంభం కానున్నాయి. కూటమి ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. ఇప్పటికే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగియనుంది. దీంతో, అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజునే బడ్జెట్ ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఆర్థిక మంత్రి పయ్యావుల రాజ్ భవన్‌లో గవర్నర్ తో సమావేశ మయ్యారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత సభ వాయిదా పడనుంది. అనంతరం బీఏసీ సమావేశం ఏర్పాటు చేసి సమావే శాల నిర్వహణ పైన నిర్ణయం తీసుకోనున్నారు. వారం రోజుల పాటు సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశంలో బడ్జెట్ తో పాటుగా అనేక కీలక బిల్లులను ప్రభుత్వం ప్రతిపాదించనుంది. "మరో ఎన్నికల హామీ అమలు - వారి ఖాతాల్లో నెలకు రూ 3 వేలు..!!" మంత్రివర్గం ఆమోదం ఈ సమావేశాలకు ముందు ఏపీ మంత్రివర్గం సమావేశం కానుంది. బడ్జెట్ కు ఆమోద ముద్ర వేయనుంది. ఈ బడ్జెట్‌లో ఈ సారి సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సమాచారం. కేంద్రం జమిలి ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయింది. అందులో భాగంగా ఇప్పటికే పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇక, జనవరి నుంచి జన్మభూమి -2, కొత్త రేషన్ కార్డుల పంపిణీ పైన సూత్ర ప్రాయంగా నిర్ణయం తీసుకుంది. ఇక.. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుతో పాటుగా ఇతర హామీల అమలుకు సంబంధించి ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేస్తారని సమాచారం. పథకాలకు ప్రాధాన్యత సూపర్ సిక్స్ హామీల అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. 18 నుంచి 59 సంవత్సరాల్లోపు వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఈ పథకం ద్వారా ఇస్తామని ఎన్నికలలో కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ లో ఈ మేరకు నిధుల కేటాయిస్తూ ఈ పథకం అమలు పైనత స్పష్టత ఇస్తారని చెబుతున్నారు. అదే విధంగా మహిళలకు 10 లక్షలు వడ్డీ లేని రుణాలు అందించే అంశంపైనా బడ్జెట్ లో ప్రస్తావన చేయనున్నారు. గతంలో ఈ మొత్తం 3 లక్షలు గా మాత్రమే ఉండేది. నేటి సమావేశంలో రుణాల పైన నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఇక, యువతకు ప్రతీ నెలా రూ 3వేల స్టైఫండ్ పైనా స్పష్టత ఇచ్చే ఛాన్స్ ఉంది. వైసీపీ నేతలు ఈ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించారు.

# లీక్ మాఫియాలను జైలుకు పంపుతాం

(మొదటిపేజీ తరువాయి)

కూటమిని ప్రధాని టార్గెట్ చేసారు. ఈ కూటమి ఓబీసీలను ఒకరిపైకి ఒకరిని ఉసిగొల్పుతోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఐక్యంగా ఉంటేనే సురక్షితంగా ఉంటామని హెచ్చరించారు. అధికారం కోసం ఆ కూటమి నేతలు దేనికైనా దిగజారుతారని ప్రధాని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్యతకు కాంగ్రెస్ వ్యతిరేకంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఐక్యత లేని వరకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూనే ఉందని వివరించారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని కోరుతున్న కాంగ్రెస్ దాని మిత్రపక్షాలపై ప్రధాని విమర్శలు చేసారు.జమ్మూకశ్మీర్‌లో అధికరణ 370ని తిరిగి తీసుకురావాలని కోరటం ద్వారా సైనికులు మళ్లీ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పుకొచ్చారు. మొదటిసారి భారత రాజ్యాంగంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారని వెల్లడించారు. అదే తాను అంబేద్కర్ ఇచ్చే నివాళిగా పేర్కొన్నారు. చొరబాటుదారులను తరిమికొట్టేందుకు, అవినీతి నిర్మూలనకు ఝార్ఖండ్‌లో బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం అవసరమని చెప్పారు. తమ కూటమి గెలిస్తే జేఎమ్ఎమ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం సృష్టించిన రిక్రూట్‌మెంట్ మాఫియా, పేపర్ లీక్ మాఫియాలను జైలుకు పంపుతామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

# ఉగ్రవాదులతో ఎదురుకాల్పులు..

**దిల్లీ,నవంబరు 10 :** జమ్మూకశ్మీర్ లోని కిశ్త్‌వాడ్ జిల్లాలో ఉగ్రవాదులకు, భద్రత బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ ఆర్మీ అధికారి అమరుడయ్యాడు.మరో ముగ్గురు జవాన్లకు గాయాలయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల కిశ్త్‌వాడ్ జిల్లాలో ఇద్దరు గ్రామ రక్షక భటులను (విలేజ్ డిఫెన్స్ గార్డ్స్) ఉగ్రవాదులు కిడ్నాప్ చేసి హతమార్చారు. దీంతో వారిని పట్టుకునేందుకు బలగాలు స్థానికంగా పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి.ఈ క్రమంలోనే కేశ్వాన్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులకు, భద్రత సిబ్బందికి మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. "ఉగ్రవాదుల కదలికలకు సంబంధించి అందిన నిఘా సమాచారం ఆధారంగా బలగాలు సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాయి. ఇటీవల ఇద్దరు గ్రామ రక్షక భటులను హతమార్చిన ఉగ్రవాదులు కూడా వీరే. ఎన్‌కౌంటర్‌లో తొలుత జేసీవో సహ నలుగురు ఆర్మీ సిబ్బంది గాయపడ్డారు. చికిత్స పొందుతూ జేసీవో ప్రాణాలు కోల్పోయారు" అని సైన్యానికి చెందిన వైట్ నైట్ కోర్ ట్వీట్ చేసింది.ఆ జేసీవోను ఆర్మీ స్పెషల్ ఫోర్సెస్‌కు చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్



(జేసీవో) నాయబ్ సుబేదార్ రాకేశ్ కుమార్‌గా గుర్తించారు. విధి నిర్వహణలో అమరుడైన రాకేశ్ త్యాగానికి సెల్యూట్ అని వైట్ నైట్ కోర్ తెలిపింది. ఈ ప్రాంతంలో ముగ్గురు లేదా నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు భావిస్తున్నామని, ఆపరేషన్ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# రష్యాకు 'అక్టోబర్' షాక్..రోజుకు 1500 మంది సైనికుల మృతి

**లండన్,నవంబరు 10 :** రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై.. దాదాపు మూడేళ్లు గడుస్తోంది. అయితే.. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అత్యం త దారుణమైన ప్రతిఘటనను అక్టోబర్ నెలలో రష్యా బలగాలు ఎదు ర్కొన్నాయని బ్రిటన్ సాయుధ దళాల అధిపతి అన్నారు. అక్టోబర్‌లో రోజుకు సగటున 1,500 మంది రష్యన్ సైనికులు మరణించటం లేదా గాయపడటం జరిగిందని బ్రిటన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ టోనీ రాడాకిన్ తెలిపారు."రష్యా తన యుద్ధంలో మరణించిన వారి సంఖ్యను వెల్లడించలేదు. అయితే ఫిబ్రవరి 2022లో రష్యా.. ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి దండయాత్రను ప్రారం భించి నప్పటి నుండి గత నెలలో అత్యధికంగా సైనికులను కోల్పోయింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆశయం కారణంగా సమామరు 7 లక్షమ మంది మరణించటం లేదా గాయపడటం జరిగింది. పుతిన్ ఆశయం కోసం రష్యా ఈ భారీ నష్టం,నొప్పి, బాధ భరించవల్సి వచ్చింది.

# ఐఏఎస్‌లకు వార్నింగ్ ఇస్తే సుమోటోగా కేసులు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన అటవీశాఖ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. అనంతరం మీడి యాతో మాట్లాడుతూ వైకాపా అధ్యక్షుడు జగన్‌పై, ఆ పార్టీ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అడిగితే భద్రత కల్పిస్తామని చెప్పారు. ఇరవై ఏళ్లు అధికారంలో ఉంటామంటూ అధికారులను ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్నారని.. ఘోరమైన తప్పిదాలు చేయించారని జగన్‌ను ఉద్దేశించి పవన్ అన్నారు. "మాజీ సీఎం అయినా ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. మీకు బాధ్యత ఉండాలి. సప్త సముద్రాలు అవతల ఉన్నా పట్టుకొస్తామని తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడిని, రిటైర్ అయినా వదలబోమని డీజీపీని ఉద్దేశించి అన్నారు. అధికారులు తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తున్నారు. మీరు బెదిరిస్తే ఎవరూ బెదిరిపోరు. అధికారులపై చిన్న గాటు పడినా చూస్తూ ఊరుకోం.. వారిపై చిన్న ఈగ వాలినా మీరే బాధ్యత వహించాలి. ప్రజాస్వామ్యాన్ని బలంగా తీసుకెళ్లాల్సిన నాయకులు.. ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎలా?" అని నిలదీశారు. అటవీ శాఖకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పవన్‌కల్యాణ్ తెలిపారు. అడవుల రక్షణకు అటవీ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని చెప్పారు. "అటవీ శాఖ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ మరిచిపోకూడదు. వివిధ వర్గాల నుంచి అటవీశాఖకు రూ.5కోట్ల విరాళం సేకరించి ఇస్తా. భవిష్యత్తులో అటవీ అమరులకు స్తూపాలు నిర్మించి నివాళులర్పిద్దాం. స్మగ్లర్ల నుంచి అడవుల రక్షణకు ఎలాంటి సహాయమైనా అందిస్తాం. అటవీశాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. విధులు నిర్వహిస్తూ 23 మంది ప్రాణాలు కోల్పోయారు. అమరుల స్మరణకు ఫారెస్ట్ ఆఫీస్ బ్లాక్‌లకు వారి పేర్లు పెట్టాలి"అని పవన్ కల్యాణ్ అన్నారు. మహిళా భద్రత విషయంలో సమాజంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# అమరావతి అభివృద్ధికి ముందడుగు..

(మొదటిపేజీ తరువాయి)

సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణ సహకారాన్ని అందించనున్నట్టు స్పష్టం చేసింది. ఈ నిధులతో రాజ ధాని అమరావతిలో అత్యున్నత ప్రమాణాలతో మౌలిక వసతులు, హరిత నిర్మాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉండేలా కార్యాచరణ చేపట్టాలని స్పష్టం చేసింది. ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికలు అమలు చేయాలని సీఆర్‌డీఏను ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రధాన రహదారులు, డక్టులు, డ్రెయిన్‌లు, వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా కాలువలు, నీటి రిజర్వాయర్‌లు, సురక్షిత తాగునీరు లాంటి సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులు చేపట్టాలని ఆదేశించారు.అమరావతి రాజధాని సుస్థిరాభివృద్ధికి ఏపీ సీఆర్‌డీఏ ప్రతిపాదనలు సమర్పించగా.. కేంద్ర ఆర్థిక వ్యవహారాల శాఖ ఆమోదించిందని వెల్లడించారు. ఈ ప్రతి పాదనలకు ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకులు కూడా ఆమోదం తెలిపి అమరావతి నగర నిర్మాణం అభివృద్ధికి చెరో 800 మిలియన్ డాలర్ల మేర ఆర్థిక సాయం అందిం చేందుకు ముందుకు వచ్చినట్టు వెల్లడించారు. మిగతా నిధులను కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకుంటుందని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం పొందేందుకు ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్‌కు అధికారం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికల ఆధా రంగా దశల వారీగా బ్యాంకుల నుంచి నిధులు పొందేందుకు ప్రత్యేక ఖాతా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికల కోసం బడ్జెట్ లో ప్రత్యేక కేటాయింపులతో పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ సీఆర్‌డీఏ కమిషనర్ అధీనంలోనే ఈ అభివృద్ధి, నిర్మాణ ప్రణాళికలు అమలు చేయనున్నట్టు స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపు, ఎల్లుండి దిల్లీలో ప్రపంచ బ్యాంకు,ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రుణ సహకారంపై సీఆర్‌డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ ఒప్పందం కుదుర్చుకోనున్నారు.

# 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

**ముగిసిన జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం..**

**దిల్లీ,నవంబరు 10 :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్ ఖన్నా..51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి భవన్ ఇందుకు వేదిక కానుంది. ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు వెలువరించిన ధర్మాసనాల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక భూమిక పోషించారు.ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమాపణలు కోరుతున్నా-జస్టిస్ డి.వై.చంద్రచూడ్ దిల్లీలోని ప్రముఖ కుటుంబానికి చెందిన జస్టిస్ ఖన్నా.. దిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి దేవ్ రాజ్ ఖన్నా కుమారుడు. దివంగత మాజీ న్యాయమూర్తి జస్టిస్ హెచ్.ఆర్.ఖన్నా సమీప బంధువు. 1960 మే 14న జన్మించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. దిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యను అభ్యసించారు. నేషనల్ లీగల్ సర్వీస్ అథారటీ కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా పనిచేశారు. దిల్లీ బార్ కౌన్సిల్‌లో 1983లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న జస్టిస్ ఖన్నా.. తొలిరోజుల్లో తీస్‌హజారీ కాంప్లెక్సులోని జిల్లా కోర్టుల్లో ప్రాక్టీసు చేశారు.ఆదాయపన్ను శాఖ సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సుదీర్ఘకాలం కొనసాగారు. 2004లో దిల్లీ నేషనల్ కాపిటల్ టెర్రిటరీ స్టాండింగ్ కౌన్సిల్ (సివిల్)గా నియమితులయ్యారు.2005లో దిల్లీ హైకోర్టు అదనపు జడ్జిగా నియమితులయ్యారు. ఆ మరుసటి ఏడాది శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు అందుకున్నారు.2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.నవంబర్ 11న సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ ఖన్నా.. 2025 మే 13 వరకు ఆ పదవిలో కొనసాగుతారు.ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ ఐదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులో జస్టిస్ ఖన్నా కూడా ఒకరు.కేంద్ర ప్రభుత్వం 370వ రాజ్యాంగ అధికరణం రద్దు చేయడాన్ని జస్టిస్ ఖన్నా సమర్థించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు సురక్షితమై నవని, బోగస్ ఓట్ల నిర్మూలనలో కీలక పాత్ర పోషించాయని జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గతంలో తీర్పు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల వేళ దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు జస్టిస్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తొలిసారి మధ్యంతర బెయిల్ ఇచ్చింది. పెండింగ్ కేసులు తగ్గించడం, సాధ్యమైనంత త్వరగా తీర్పులు ఇచ్చేందుకు ఆయన ప్రాధాన్యం ఇస్తారు.

## ప్రియురాలి తండ్రిపై కాల్పులు

**హైదరాబాద్,నవంబరు 10 (ఆంధ్రపత్రిక):** ప్రేమ వివాహానికి అడ్డొస్తున్నాడని ప్రియురాలి తండ్రిపై ఓ యువకుడు కాల్పులు జరిపిన ఘటన హైదరాబాద్ సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అంబర్‌పేటకు చెందిన బల్వీందర్‌సింగ్ (25), సరూర్‌నగర్ పీఎస్ పరిధిలోని వెంకటేశ్వ రకాలనీకి చెందిన ఓ యువతి (23) కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఈ విషయం ఇంట్లో తెలియడంతో యువతిని ఆమె తండ్రి ఇటీవలే అమెరికా పంపించారు. ఈ క్రమంలో ఆదివారం యువతి ఇంటికి వచ్చిన బల్వీందర్‌సింగ్ యువతి తండ్రి రేవంత్ ఆనంద్‌తో వాగ్వాదానికి దిగాడు. ఆగ్రహంతో ఊగిపోయిన నిందితుడు తన వెంట తెచ్చుకున్న ఎయిర్ గన్‌తో రేవంత్ ఆనంద్‌పై ఒక రౌండ్ కాల్చాడు. తూటా కంట్లో నుంచి దూసుకెళ్లడంతో తీవ్ర గాయమైంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. నైరుతి బంగాళాఖాతంలో ఉన్న నిన్నటి ఉపరితల అవర్తనము.. ఆదివారం నవంబరు 10వ తేదీ 2024 ఉదయం 08.30 గంటలకు సగటు సముద్ర మట్టానికి 3.6 కి. మీ ఎత్తు వరకు విస్తరించి అదే ప్రాంతంలో కొనసాగుతుంది. దీని ప్రభా వంతో రానున్న 36 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. తదుపరి 2 రోజులలో ఇది దాదాపు పశ్చిమ దిశగా తమిళనాడు/శ్రీలంక తీరాల వైపు నెమ్మదిగా కదు లుతుంది. నైరుతి బంగాళాఖాతంలో ఉన్న నిన్నటి ఉపరితల అవర్తనము.. ఆదివారం నవంబరు 10వ తేదీ 2024 ఉదయం 08.30 గంటలకు సగటు సముద్ర మట్టానికి 3.6 కి. మీ ఎత్తు వరకు విస్తరించి అదే ప్రాంతంలో కొనసాగుతుంది. దీని ప్రభావంతో రానున్న 36 గంటల్లో అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. తదుపరి 2 రోజులలో ఇది దాదాపు పశ్చిమ దిశగా తమిళనాడు/శ్రీలంక తీరాల వైపు నెమ్మదిగా కదులుతుంది.నైరుతి బంగాళాఖాతం నుండి తూర్పు మధ్య బంగాళాఖాతం మీదుగాపై ఉపరితల ఆవర్తనం నుంచి ఉన్న ద్రోణి మధ్య ట్రోపో ఆవరణము వరకు విస్తరించి కొనసాగుతుందని.. భారత వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటన ప్రకారం.. రాబోవు మూడు రోజులకు వాతావరణం ఏ విధంగా ఉండబోతుందో తెలుసుకోండి..నైరుతి బంగాళాఖాతం నుండి తూర్పు మధ్య బంగాళాఖాతం మీదుగా పై ఉపరితల ఆవర్తనం నుంచి ఉన్న ద్రోణి మధ్య ట్రోపో ఆవరణము వరకు విస్తరించి కొనసాగుతుందని.. భారత వాతావరణ శాఖ పేర్కొంది. దీని ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటన ప్రకారం.. రాబోవు మూడు రోజులకు వాతావరణం ఏ విధంగా ఉండబోతుందో తెలుసుకోండి..ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ ఆదివారం, సోమవారం, మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఆదివారం, సోమవారం, మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. సోమవారం తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరు ములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట సంభవించే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశ ముంది.ఆదివారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఆదివారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. మంగళవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

# చేనేతలను అన్ని విధాల ఆదుకుంటాం



## కొలనుకొండలో పద్మశాలి భవన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** కూటమి ప్రభుత్వంలో చేనేతలను అన్ని విధాల ఆదుకుంటామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి-విజయవాడ బైపాస్ లోని కొలనుకొండ సమీపంలో పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న నూతన పద్మశాలీ భవన్ శంకుస్థాపన కార్యక్రమానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పద్మశాలీ భవన్ కు శంకుస్థాపన చేశారు. పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు స్వర్గం పుల్లారావు దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు పీఐడబ్ల్యూఏ సభ్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. 17 ఏళ్ల క్రితం విజయవాడలో ప్రారంభమైన పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్.. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమల ద్వారా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. పేద విద్యార్థులు, చేనేత కుటుంబాలకు దాదాపు మూడు కోట్లకు పైగా సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..



మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వీవర్స్ శాల ఏర్పాటు చేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచామన్నారు. చేనేత మహిళలకు పెద్దఎత్తున ఆధునిక రాట్నాలను పంపిణీ చేశామని తెలిపారు. పీఐడబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు, నూతన పద్మశాలీ భవన్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు.



# రైల్వే స్టేషన్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన మాగుంట

**ఒంగోలు,నవంబర్ 9 (ఆంధ్రపత్రిక):** నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో భాగంగా దర్శిలో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే స్టేషన్ యొక్క నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, దర్శి నియోజకవర్గ ఇంచార్జి, గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, దర్శి టౌన్ 2వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, మరియు వివిధ మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరాలయంలో ఘనంగా ప్రారంభమైన

# చండీయాగం



**తిరుపతి, నవంబర్ 10, (ఆంధ్రపత్రిక):** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి హెూమం(చండీయాగం) ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేషపూజ, హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు చండీయాగం వైభవంగా జరుగనుంది. యాగశాలలో ఉదయం పూజ, నిత్యహెూమం, చండీహెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. కాగా, గృహస్తులు రూ.500/- టికెట్‌తో ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు.







వనసమారాధనలో భవానీ ద్వీపంలో గడుపుతున్న పిల్లలు, పెద్దలు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్






విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మాజీ ఎడిటర్ కె.శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించిన ఏపీయూడబ్ల్యూజె నాయకులు

## జగన్ అసెంబ్లీ సమావేశాలకు

# వెళ్లాలి



## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ,నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** ఏపీ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ప్రభుత్వం తొలిరోజే పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో వైకాపా అధినేత జగన్ ఏపీ అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కోరారు. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టుల తరపున ప్రతినిధులు ఎవరూ లేకపోవడంతో అధికార పార్టీని ప్రశ్నించే వారే లేరని తెలిపారు. తెదేపా, భాజపా, జనసేన కూటమిగా అధికార పక్షంలో ఉన్నారని చెప్పారు. వైకాపా ప్రతిపక్ష హెూదాలో అసెంబ్లీలో ప్రజల తరపున సమావేశాలకు హాజరుకావాలని సూచించారు.



## వైభవంగా 'ఆర్ట్ ఆఫ్ ఏపీ'

# పుస్తకావిష్కరణ

**విజయవాడ పశ్చిమ, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** కళాకారుల వివరాలతో రూపొందించిన 'ఆర్ట్ ఆఫ్ ఏపీ' పుస్తకం ఎంతో అమూల్యమైనదని శాసనసభ్యులు, ఏపీ శాసనసభ పూర్వపు ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం విజయవాడ భవానీపురంలోని హరిత బెరమ్ పార్క్ జరిగిన కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ ఏపీ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతు కళారంగానికి పెద్దపీట వేస్తూ వచ్చిన ఈ పుస్తకం రూపొందించిన 64కళలు. కామ్ ఎడిటర్ యల్లపు కళాసాగర్ అభినందనీయులని ప్రశంసించారు. కళారంగానికి సంబంధించిన దాదాపు 300 మంది ప్రముఖుల గురించి ఈ పుస్తకం ద్వారా లోకానికి చాటిచెప్పటం జరిగిందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కళాకారులు, దిగ్గజ కవుల గురించి వివరిస్తూ అద్భుతంగా రూపొందించిన 'కైమోడ్పులివే కళల లోగిళ్లకు' ప్రత్యేక వీడియో చిత్ర గీతాన్ని బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఈ పాట రచయిత గంటాడ గౌరి నాయుడును సభాముఖంగా ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 64కళలు. కామ్ స్ఫటిక జయంతి సంచికను పద్మశ్రీ అవార్డు గ్రహీత సివి.రాజు ఆవిష్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పి డాక్టర్ బొండా జగన్మోహనరావు నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా ఆంధ్రా యూనివర్శిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన లబ్ద ప్రతిష్ఠులైన పలువురు కళాకారులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌న్ని మోడల్ స్టేషన్‌గా

# తీర్చిదిద్దుతా..

## రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్



**అనకాపల్లి, నవంబర్ 9 (ఆంధ్రపత్రిక):** రైల్వే స్టేషన్‌ని పార్లమెంటు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వారు పరిశీలించి, త్వరతగాతిన పూర్తి చేయాలనీ ఆదేశించారు. లక్ష్మీదేవి పేట రైల్వే.లే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. జిల్లా కేంద్రమైన అనకాపల్లి రైల్వే స్టేషన్. మోడల్ స్టేషన్గా తీర్చిదిద్దుతామని అన్నారు. రైల్వే స్టేషన్ ఈ ప్రయాణికులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తామని రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు సందర్భంగా రైల్వే ప్రయాణికులతో, రైల్వే కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు సీఐడీ కస్టడీ



**అమరావతి, నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** ఏపీ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముంబయి నటి కేసులో ప్రధాన నిందితుడు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు. తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా విజయవాడ సీఐడీ కోర్టు మూడు రోజులపాటు సీఐడీ కస్టడీకి అనుమతిచ్చింది. దీంతో విచారణ నిమిత్తం కుక్కల విద్యాసాగర్‌ను గుంటూరు తీసుకువచ్చిన పోలీసులు.. తొలుత జీజీహెచ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి తరలించారు.



విజయవాడ సమీపంలోని వెలగపూడిలో ఏపీ అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లలో పోలీసు సిబ్బంది..





# 13న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి ఆస్థానం

**తిరుమల,నవంబర్ 10 (ఆంధ్రపత్రిక):** నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించు కొని శ్రీవారి ఆలయంలో సాలక ట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించ నుంది. వేంకట తురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తి ని శ్రీదే వి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోద యానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాల లోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంథాల్లో పేర్కొ న్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైనశ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహెూత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది.

### ప్రాశస్త్యం..:

పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.

### నంబదువాన్ కథ:

కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబ దువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసు ని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది.

### సూర్యదయానికి ముందే ఎందుకు?:

14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండ గా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు.

### ఆస్థానం:

ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com